వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 31 ఆగస్టు 2023

## తగ్గిన టమోటా .... కిలో రూ.14లు

మదనపల్లె, ఆగస్టు 30 ప్రభాతవార్త :



టమోటా ధరలు వారం రోజులుగా తగ్గుముఖం పడుతున్నాయి. బుధవారం మార్కెట్ యార్డులో కిలో టమోటా రూ.14 నుంచి 16ల వరకు ధర పలికింది. టమోటాలు దిగుబడి తగ్గినా బయట ప్రాంతాల్లో డిమాండ్ లేకపోవడం వల్ల రోజు రోజుకు ధరలు తగ్గుతున్నాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. 15రోజుల క్రితం మదన పల్లె మార్కెట్‌యార్డులో ఆకాశానంటిన టమోటా ధరలు ఉన్నఫలంగా తగ్గుముఖం పట్టాయి. ధరలు ఇంకా తగ్గితే రైతులు నష్టపోవాల్సి వస్తుందని పలువురు చెబుతున్నారు. టమోటా వ్యాపార లావాదేవీలకు మదనపల్లె మార్కెట్‌యార్డు రాష్ట్రంలోనే పేరుపొందింది. ఏడాదిపొడవునా మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో రైతులు టమోటాలు సాగు చేస్తారు. ఇక్కడ నుండి టమోటాలు రాష్ట్రంలోని వివిధ నగరాలతో పాటు తమిళనాడు, కర్నాటక, ఒడిస్సా, మహారాష్ట్ర, కేరళలకు ఎగుమతి అవుతాయి.

## రైతులను అన్నివిధాలా ఆదుకుంటాం

### – ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల, ఆగస్టు 30, ప్రభాతవార్త :



తెదేపా అధినేత చంద్ర, ఆయన తనయుడు నారా లోకేష్‌ల వల్లే రాయలసీమకు వర్షాలు పడడటం లేదని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. వేముల మండలంలో వర్షాభావ పరిస్థితులతో దెబ్బతిన్న పంటలను బుధవారం ఆయన పరిశీలించారు. దెబ్బతిన్న పంటలను వ్యవసాయాధికారులతో మాట్లాడి ఈక్రాప్ చేయించి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించేలా చూస్తామని ఎంపీ భరోసా ఇచ్చారు. వైఎస్ఆర్, జగనన్న పాలనలో వర్షాలు బాగా పడ్డాయన్నారు. చంద్రబాబు ప్రాజెక్టులపై యుద్ధం అని ఈ ప్రాంతంలో అడుగు పెట్టగా, లోకేష్‌బాబు యువగళం పేరుతో ఈ ప్రాంతంలో అడుగుపెట్టడంతో వర్షాలు పడలేదని ప్రజలు అనుకుంటున్నారన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి

### భాజాపా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి



పీలేరు, ఆగస్టు 30 ప్రభాతవార్తః

కలికిరి రాజంపేట పార్లమెంటు పరిధిలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలు బీజేపీ బలోపేతమే లక్ష్యంగా నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చినట్లు విలేకరుల సమావేశంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, భాజాపా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని కలికిరి ఆర్‌అండ్‌బి అతిధిగహంలో మూడురోజులు పాటు రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఉన్న పీలేరు, మదనపల్లె, తంభళ్లపల్లె, రాయచోటి, రాజంపేట, రైల్వే కోడూరు, పుంగనూరు, నియోజకవర్గ బాజాపా నాయకులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా దాహార్తి శాశ్వత నివారణకు తాను సీఎంగా ఉన్నప్పుడు రూ.7వేల కోట్లతో కండలేరు నుంచి మంచినీటి పథకం రూపకల్పన చేశానని మొదటి విడతలో ఆరువేల కోట్లు రూపాయలు మంజూరు చేసి వాటిలో 3400 కోట్లుతో పథకాన్ని భూసేకరణతో పాటు టెండర్ల ప్రక్రియ కూడా పూర్తిచేశానని కేవలం గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతి రావాల్సిన సమయంలో తాను పదవి నుంచి దిగిపోయానన్నారు. 2014లో సీఎం పదవి చేపట్టిన నారా చంద్రబాబునాయుడు కారణం లేకుండా దాన్ని పూర్తిగా రద్దు చేశారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా వైకాపా ప్రశ్నించలేదన్నారు. తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా దాని గురించి పూర్తిగా విస్మరించడం బాధాకరమన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ప్రతి కుగ్రామానికి ఏడాది పొడవునా సురక్షితంగా తాగునీటిని అందించ గలిగిన పథకాన్ని నిర్లక్ష్యం చేయడం ద్వారా అటు తెదేపా ఇటు వైకాపా తీరని ద్రోహం చేశారన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అభివద్ది క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి తీసుకుని పోయే అవసరం ఉందన్నారు. నరేంద్రమోడీ, అమిత్‌షా జేపీ నడ్డా నాయకత్వంలో కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు బీజేపీ తీర్థం పుచ్చుకున్న తరువాత మొదటిసారి పీలేరు నియోజకవర్గానికి రావడం బీజేపీ నాయకుల్ని కార్యకర్తల్ని కలవడం సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమం లో రాజంపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఏవి. సుబ్బారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పులినరేంద్రకుమార్‌రెడ్డి, రాయచోటి అసెంబ్లీ కన్వీనర్ శవగంగిరెడ్డి, యువమోర్చా జిల్లా అధ్యక్షులు బీజేవైఎం నిమ్మనపల్లె పురుషోత్తం, నరేస్, అల్లాబక్షు, రామాంజులు పాల్గొన్నారు.

## కన్న తండ్రే కాలయముడు

**కొడుకును హత్య చేసిన కసాయి తండ్రి**

**-అగస్త్యలింగాయపల్లెలో దారుణం**

**-కత్తితో కొడుకు గొంతు కోసి హత్య**



కమలాపురం, ఆగస్టు 30, ప్రభాతవార్త:

కడప జిల్లా కమలాపురం మండలం అగస్థ్యలింగాయపల్లె గ్రామంలో బుధవారం తెల్లవారుజామున కన్న తండ్రి కొడుకును హతమార్చిన సంఘటన చోటు చేసుకుంది. మండల పరిధిలోని నల్లలింగాయపల్లె అగస్థ్యలింగాయపల్లెకు చెందిన వీరం శివశంకర్‌రెడ్డికి ఎర్రగుంట్ల మండలం తిప్పలూరుకు చెందిన సుజాతతో 2006లో వివాహమైంది. ఆగస్థ్యలింగాయపల్లెలో జీవనం ఉంటున్నారు. శివశంకర్‌రెడ్డి స్థానిక భారతి సిమెంట్ ఫ్యాక్టరీలో ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు. వీరి దాంపత్య జీవితం కొన్ని రోజులు సజావుగా సాగింది. కొన్ని రోజులుగా వీరశంకర్‌రెడ్డి భార్యపై అనుమానం పెంచుకుని తరచూ గొడవపడేవాడు. పిల్లలు ఇద్దరిలో పెద్దకుమారుడు సోమేశ్వర్‌రెడ్డి (11) తనకు పుట్టలేదని అనుమానించాడు. ఎలాగైనా ఆ పిల్లవాన్ని హతమార్చాలని ఆలోచించాడు. మంగళవారం రాత్రి సోమేశ్వర్‌రెడ్డి తండ్రి పక్కనే నిద్రించాడు. ఇదే అదనుగా శివశంకర్‌రెడ్డి బుధవారం తెల్లవారుజామున కుమారుని గొంతు కోశాడు. భయపడి నిద్రమేల్కొన్న సోమేశ్వర్‌రెడ్డి గట్టిగా అరవడంతో పక్కనే నిద్రిస్తున్న సుజాత పరుగున కుమారుని వద్దకు వెళ్లింది. అప్పటికే తీవ్ర రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతున్న కుమారున్ని చూసి నిశ్చేష్టురాలయింది. చుట్టుపక్కల వారి సాయంతో సోమేశ్వర్‌రెడ్డి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమద్యలోనే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. కన్న కొడుకు మృతిని జీర్ణించుకోలేని సుజాత కన్నీరుమున్నీరుగా విలపించడం చూపరు లను కలిచివేసింది. సోమేశ్వర్‌రెడ్డి మరణంతో ఆగస్త్యలింగాయపల్లెలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న కమలాపురం ఎస్ఐ చిన్న పెద్దయ్య తర పిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. కన్నకొడుకునే హత్యమార్చిన శివశంకర్‌రెడ్డిని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సచివాలయాల్లో కొరవడిన పర్యవేక్షణ

- **బయోమెట్రిక్ వేసేందుకే వస్తున్న సిబ్బంది**
- **కేవలం ముగ్గురికే పని**




రాయచోటి ఆగస్టు 30, ప్రభాతవార్త

సచివాలయ వ్యవస్థ నా మానస పుత్రిక.... మీ ఇంటి ముంగిటకే సేవలను అందజేస్తూ మీకు కష్టం లేకుండా చూసుకుంటున్నాం ఇది సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతి మీటింగ్ లోను ఇచ్చే ప్రసంగం ఇది నిజమేనా అని ప్రజలను అడిగితే మాత్రం కాస్త ఆలోచిస్తారు ఎందుకంటే సచివాలయాలు అనుకున్నంత స్థాయిలో పనిచేయడం లేదనేది చాలామంది వాదన ముఖ్యమంత్రి చెప్పినంత బలంగా సేవలు అందడం లేదు అర కోరగానే సేవలు అందుతున్నాయి అది చాలా సచివాలయాల్లో మామూలు చెల్లించాల్సిందే ఆలనా పాలనా లేక సిబ్బంది ఇష్టానుసారం మారింది

**ముగ్గురిపైనే భారం**

ప్రతి సచివాలయంలోనూ 11 మంది సిబ్బంది ఉంటారు వీరిలో ఇద్దరికో ముగ్గురికి సచివాలయాల్లో పని ఉంటుంది మిగిలిన వారంతా ఖాళీయే ప్రతి సచివాలయానికి ఫిషరీస్ అసిస్టెంట్ ఉన్నారు వెటర్నరీ అసిస్టెంట్ ది ఇదే పరిస్థితి. పాడి రైతులకు ఏదైనా సమస్య వస్తే ప్రభుత్వ పశువైద్యశాలకు వెళ్ళిపోతున్నారు. సచివాలయాల్లో వెటర్నరీ అసిస్టెంట్ ఒకరు ఉంటారని వారికి తెలియదు. వీరు ఉదయం కార్యాలయానికి వస్తారు వెళతారు అంతే ఇలా ఎనిమిది మంది ఏ పని లేకుండా నెట్టుకొస్తున్నారు దీంతో వీరు ఏ సమయంలో ఉంటారో తెలియని పరిస్థితి ఉదయం బయోమెట్రిక్ వేసిన తర్వాత వారి ఇష్టం ఎవరి పర్యవేక్షణ లేకపోవడంతో ఒకరో ఇద్దరో ఉంటారు మిగిలిన కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి ప్రతి సచివాలయానికి కార్యదర్శి ఉన్న నామ మాత్రమే జిల్లావ్యాప్తంగా చాలా సచివాలయాల్లో ఇదే పరిస్థితి గతంలో జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణ ఉండేది నిత్యం సచివాలయం తనిఖీ చేసేవారు నేడు అదే కరువైంది ఈ సచివాలయాల్లో ఐదు ప్రభుత్వ శాఖలకు చెందిన 500 పైబడి సేవలందిస్తున్నట్లు చెబుతున్నారు వీటిలో సగం సేవలు అందరం గగనమే

**జగనన్న సురక్ష మెలిక**

గతంలో మండల కేంద్రాలకు వెళ్లి పూర్తి చేసుకునే పనులు చేరువ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసింది అయితే కొన్ని పనుల నిమిత్తం సచివాలయాలకు వెళ్లిన మండల కేంద్రాలకు వెళ్ళవలసి వస్తుంది దీంతో ప్రజలు ఇంకెందుకు సచివాలయాలని ప్రశ్నించుకోవడం కోసమేరుపు ఇటీవల జగనన్న సురక్ష అంటూ ఊరు వాడ ఊదర గొట్టారు సేవలు ఉచితం అంటూ ఒక ట్యాగ్ లైన్ పెట్టారు అయితే జగనన్న సురక్షలో కూడా సేవలు ఉచితంగా అందలేదు కేవలం జగనన్న సురక్ష జరగబోయే వారం ముందు మాత్రమే సేవలు ఉచితం ఆ తర్వాత ముందు కూడా యధాప్రకారమే వసూళ్లు సాగినట్లు సమాచారం ఇందులో కొంతమంది చేతివాటం ప్రదర్శించినట్టు సమాచారం ప్రభుత్వం మాత్రం నెల అంతా ఉచితంగా సేవలు చేసినట్టు ప్రచారంతో ఊదరగొట్టింది

**సిబ్బంది చేతివాటం**

సచివాలయాల్లో పనిచేసే కొంతమంది సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నట్టు సమాచారం. ఆదాయం, కుల ధృవీకరణతో పాటు ఇతర రెవిన్యూ పరమైన సేవలకు సంబంధించి కొంతమంది సచివాలయ సిబ్బంది కాసులకు కక్కుర్తి పడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి ముఖ్యంగా కౌలు రైతు కార్డులు పీఎం కిసాన్‌కు సంబంధించి ఈ కేవైసీ ఇతర రెవెన్యూ సేవలకు ప్రజల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నారంటూ పుకార్లు ఉన్నాయి మరికొన్ని సేవలకు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకంటే అధికంగా కూడా వసూళ్లకు పాల్పడుతున్నారు అయితే ఇవేమీ తెలియని జనం ఇంతేనేమో అనుకుంటూ అడిగినంత ఇచ్చి వచ్చేస్తున్నారు ఈ మామూళ్లకు సచివాలయ సిబ్బంది సేవలపై అంతగా అవగాహన లేని వారిని పీడించడం కొసమెరుపు మామూళ్లలో కొందరు వాలంటర్లు వారికి సహాయపడుతున్నారు ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించి లాగేస్తున్నట్టు తెలిసింది కొత్త రేషన్ కార్డులు కొత్త పెన్షన్ మంజూరైన చేతివాటం ప్రదర్శిస్తున్నారు లబ్ధిదారులు పని అయిందా లేదా అనేది చూసుకొని అడిగినంత మొట్ట చెబుతున్నాడు సచివాలయంలో ఏ ధ్రువీకరణ పత్రం తీసుకున్న చేయి తడపాల్సిందే కొందరు సచివాలయం సిబ్బంది విధులకు వచ్చి హాజరు వేసుకుని వెళ్లిపోయి ముగింపు సమయానికి వస్తుంటారని ప్రచారం ఉంది ఇది జిల్లా వ్యాప్తంగా చాలా సచివాలయాల్లో సాగుతుంది సచివాలయాల్లో ఒకరిద్దరిపైనే పని భారం ఉంటుంది మిగిలిన వారంతా ఖాళీయే

**కానరాని సమాచార పట్టిక**

సచివాలయాల ద్వారా ప్రజలకందె ఉచిత సేవలకు సంబంధించి ఆయా కార్యాలయాల వద్ద సమాచార పట్టిక ఏర్పాటు చేయాలి కానీ జిల్లా వ్యాప్తంగా చాలా సచివాలయాల్లో ఆ పట్టిక ఎక్కడ కనిపించడం లేదు ఆ పట్టిక కనిపిస్తే దాని ప్రకారమే సేవలందించాలి. ఆ పట్టిక ఎత్తి వేస్తే అసలు ఇబ్బందే ఉండదు. ఏ సేవకు ఎన్ని రోజులు పడుతుంది ప్రభుత్వం నిర్దేశించిన ధర ఎంత అనే అంశాలు తెలియక చాలామంది నాన్న ఆగచాట్లు పడుతున్నారు ఇదే అదనుగా సచివాలయ సిబ్బంది మామూళ్లకు తెగబడుతున్నారు ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక చాలా సచివాలయాల్లో పనిచేసే సిబ్బందిలో కొంతమంది ఇష్టానుసారం విధులు నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి దీనివల్ల ప్రభుత్వం ఆశించిన రీతిన సేవలందడం లేదు

## పథకాలు భేష్... ప్రజలు జోష్

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త

ప్రభుత్వ పథకాలు భేష్ అని, ఆ ఆనందంలో ప్రజలు కూడా జోష్‌లో ఉన్నారని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం రైల్వేకోడూరు మండలంలోని ఓబనపల్లె-2లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల్లో వైసిపి ప్రభుత్వం చక్కటి పథకాలతో జోష్ నింపుతున్నారని అదేవిధంగా సంబంధిత ప్రజలు కూడా వైసిపికి మద్దతు ఇస్తున్నారని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ప్రభుత్వంపై చూపిస్తున్న ఆదరణ అత్యంత గొప్ప విషయమని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎన్ని ప్రతిపక్షాలు ఉన్నా వైసిపికి తిరుగులేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, ప్రతాప్‌రెడ్డి, దూదేకల సంఘం నాయకులు బాషాతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయిలకు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు.

## నవరత్నాలతో సకల జనుల సంక్షేమం

### అభివృద్ధి సంక్షేమ పథకాలకు కేరాఫ్ ఆంధ్రప్రదేశ్ : ఎంఎల్‌ఏ శ్రీకాంత్‌రెడ్డి

రామాపురం ఆగస్టు 30, ప్రభాతవార్త



సీఎం జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాలతో సకల జనుల సంక్షేమం జరుగుతోందని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రామాపురం మండలం నల్లగుట్టపల్లె గ్రామంలో ఉదయం 6 గంటలకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి గ్రామ సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు,అధికారులుతో కలసి శ్రీకాంత్‌రెడ్డి నిర్వహించారు. కర్ణపు వాండ్లపల్లె, జగనన్న కాలనీ, రామాపురం, బి రాచపల్లె, హరిజన వాడలలో గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరించారు. సమస్యలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆంధ్రప్రదేశ్ కేరాఫ్ అడ్రస్ గా మారిందన్నారు. ఇతర రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు చూస్తున్నాయన్నారు. ఏ గడపకు వెళ్లినా నవరత్న వెలుగులు ప్రసరిస్తున్నాయి. లబ్దిదారులలో పథకాల సంతోషం వెల్లివిరుస్తోంది. సీఎం జగన్ సంక్షేమ పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడ్డాయని శ్రీకాంత్ రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వంలో వీధులలో పర్యటిస్తున్నప్పుడు మీకు ఏయే పథకాలు అందుతున్నాయి. జగనన్న ఇస్తున్న పథకాలు బాగున్నాయా అని అడగ్గా.. సీఎం జగనన్న అందిస్తున్న పథకాలన్నీ చాలా బాగున్నాయని, అర్హత ఉంటే పథకాలే ఏ ఒక్కరి సిపారసు లేకుండానే తమ ఇళ్లకే నేరుగా అందుతున్నాయని,ఈ విధంగా పథకాలు అందిస్తుండడం గతంలో ఏ ప్రభుత్వం చేయలేదని, ఇప్పుడు సీఎం అందిస్తున్నారని, మళ్లీ మళ్లీ జగనన్న ప్రభుత్వమే రావాలని కోరుకుంటున్నామని ఆయా ప్రాంతాల ప్రజలు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఎదుట ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి జాకీర్ హుస్సేన్, అన్నమయ్య సింగిల్ విండో అధ్యక్షుడు అధ్యక్షుడు పెద్దిరెడ్డి ఆదినారాయణ రెడ్డి, మాజీ ఎంపిపి,మండల కన్వీనర్ గడికోట జనార్ధన్ రెడ్డి, జెడ్‌పిటిసి మాసన వెంకట రమణ,మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాధ రెడ్డి,సర్పంచ్ నాగభూషన్ రెడ్డి, యువజన విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు మండల ఉపాధ్యక్షులు రవిశంకర్ రెడ్డి, స్థానిక నాయకులు చెన్నారెడ్డి, శ్రీధర్ రెడ్డి,భక్త వత్సల రెడ్డి,సత్యా యాదవ్ , పలు గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

**ఓటరు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్ గిరీష పి.యస్.** 2లో

## జగన్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి




రాయచోటి ఆగస్టు 30, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి పరిపాలన వైఫల్యాలను ప్రజలకు తీసుకెళ్లాలని రాయచోటి నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్‌రెడ్డి కోరారు రాయచోటి పట్టణం బోస్‌నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన క్లస్టర్ ఇన్చార్జిలకు జరిగిన సమావేశంలో రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జిలు బూత్ కమిటీ మెంబర్లు ఆర్డీఎస్ టిడిపి యాప్ ఓటర్ వెరిఫికేషన్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలన జగన్ రెడ్డి పై ప్రజల తీవ్ర వ్యతిరేకత రావడంతో దొంగ ఓట్లు చేర్పించి గెలవాలని కుట్రలు చేస్తున్నారని అందరూ ఓటర్ వెరిఫికేషన్ పై అప్రమత్తంగా ఉండాలన్నారు బూతుల వారిగా టిడిపి కార్యకర్తలు సానుభూతి పరుల ఓట్లను తొలగించాలని చూస్తున్నారని రోజు వెరిఫికేషన్ చేయాలన్నారు ఫీల్డ్ వర్క్‌తో పాటు సాంకేతికతను అందిపుచ్చుకొని పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలి అన్నారు అన్ని గ్రామా లకు మహాశక్తి చైతన్య రథం వస్తుందని ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి అధికారంలోకి రాగానే మహిళలకు అందజేసే సంక్షేమ పథకాలను వివరించాలన్నారు గ్రామాల అభివృద్ధి చెందాలన్నా ప్రజా సమస్యలు పరిష్కారం కావాలన్నా వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరిని చైతన్యవంతులు చేయాలని క్లస్టర్ ఇంచార్జిలను నాయకులను కార్యకర్తలను కోరారు కార్యక్రమం లో రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్ భాష పట్టణ అధ్యక్షుడు ఖాదరవల్లి రూరల్ అధ్యక్షుడు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి తెలుగుదేశం నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

## కడప ఎంపీ వైఎస్.అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీకాంత్‌రెడ్డి, రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ విజయరామరాజుకు రాఖీలు కట్టిన మహిళలు









## ఓటరు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ గిరీష పి.యస్.



వీరబల్లి/ టి. సుండుపల్లి ఆగస్టు 30, ప్రభాతవార్త

ఓటరు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పి.యస్ అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని సంగం వాండ్ల పల్లి, పెడ్డివీడు పెద్ద హరిజనవాడ, రాగి మను దీన్నే పల్లిలలోని ఓటర్ల జాబితాను పరిసీలించారు. ముఖ్యంగా డెత్ ఓట్లను తీసివేశారా లేదా అని గ్రామాలలోని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ ఓటరు సర్వేలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చూడాలన్నారు ముఖ్యంగా డెత్ ఓట్లను తొలగించాలన్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాను ఆయన పరిశీలిం చారు. రెండు ప్రాంతాల్లో ఓటు ఉన్న, చనిపోయిన వారి పేర్లను తొలగించా ల న్నారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించి ఓటుకు దరఖాస్తు చేయించాలన్నారు.ఇంటింటికి వెళ్లి ఓటర్ జాబితాలో తప్పొప్పులను పరిశీలించాలన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో మల్లేశ్వరి, తాసిల్దార్ మహేశ్వర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ చంద్రుడు వి.అర్.ఓ కవిత, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ఇటీవల రాష్ట్రం లోనిరాజకేయ పార్టిలు వోట్ల తొలగింపుపై పరస్పార ఆరోపన లు చేసుకున్నా విషయం విధితమే అందులో భాగంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ బుధవారం మండలంలోని సుండుపల్లి, మడితాడు గ్రామాల లో పర్య టించారు. ఈ సందర్భంగా ఆయన జనవరి 1, 2022 నుండీ మార్చ్ 31, 2023, ఏప్రిల్ 4, 2023 నుండీ ఆగస్ట్ 22, 2023 వరకు తొలగించిన వోటర్ల వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వోటర్ల లో చేర్పులు, మార్పులు తొలగింపులు పక్కగా విచారించి చేయాలన్నారు. అనంతరం బుర్రల దిన్నెపల్లెలో పర్యాటించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ గ్రామానికి నీటి సమస్య ఉందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అందుకు స్పందించిన కలెక్టర్ త్రాగు నీటి సమస్య తొందరగా తీర్చాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో తహశీల్దార్ మహేశ్వర్ రెడ్డి రెవెన్యూ, సిబ్బంది పాల్గొన్నారు.

## నారా లోకేష్ యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి

కడప వైద్యవిభాగం, ఆగస్టు 30, ప్రభాతవార్త:



నారా లోకేష్ చేపట్టిన యువ గలం పాదయాత్ర బుధవారానికి 200 రోజులకు చేరుకుందని ప్రజలు లోకేష్ యాత్రకు మంగళహారతులు పడుతూ బ్రహ్మరథం పడుతున్నారని ప్రజల నుంచి రాష్ట్ర చరిత్రలో ఏ నాయకునికి ఇంత ప్రజాధరణ లేదని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు అన్నారు. టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నభీకోట శ్రీనివాసులతో ఆమూరి బాలదాసు విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ నారా లోకేష్ అసమర్థుడు, చేతగాని పప్పు అని వ్యక్తిగత జీవితంపై వైసీపీ మాజీ మంత్రులు పేర్ని నాని, కొడాలి నాని ప్రస్తుత మంత్రి ఆర్కే రోజాలు మూర్ఖత్వం, అజ్ఞానంతో మాట్లాడారని లోకేష్ యువగళం యాత్ర కు వస్తున్న ఆధరణ చరిత్రలో ఏ నాయకునికి లేదన్నారు. ఆయనకు వస్తున్న ఆధరణ చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నభీకోట శ్రీనివాసులు, క్రిస్టియన్ సెల్ అధికార ప్రతినిధి వరప్రసాద్, 46వ డివిజన్ ఇన్‌ఛార్జి భరత్‌కుమార్, 39వ డివిజన్ ఇన్‌ఛార్జి ఆరీఫ్ పాల్గొన్నారు.

## అన్నలకు రక్షణ రక్షాబంధన్ రాఖీ

కడప వైద్యవిభాగం, ఆగస్టు 30, ప్రభాతవార్త:



అన్నా చెల్లెమ్మలకు, అక్కా తమ్ముళ్లకు రాఖీ పండగ ఎంతో ముఖ్య మని జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ జి.లక్ష్మిరెడ్డి అన్నారు. రాఖీ పండగ సందర్భంగా బ్రహ్మ కుమారీ ఈశ్వరీ ఓం శాంతి అక్కయ్య లక్ష్మీరెడ్డికి రాఖీ కట్టారు. ఈ సంద ర్భంగా లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ అక్కా, తమ్ముళ్ల ప్రేమానురాగాల గుర్తింపు రాఖీ అన్నారు. ప్రతి ఒక్క అన్నా తమ్ముళ్లు వారి చెల్లెళ్ల చేత రాఖీ కట్టించుకొని వారి ఆశీస్సులు అందుకోవాలని ఆయన కోరారు.

## వృద్ధాప్యంలో వచ్చే మానసిక సమస్యలపై అవగాహన

కడప వైద్యవిభాగం, ఆగస్టు 30, ప్రభాతవార్త:



వృద్ధాప్యంలో వచ్చే మానసిక సమస్యలపై అవగాహన ద్వారా సమస్యలను అధిగమించవచ్చని క్లిని కల్ సైకాలజిస్ట్ కె.శిల్ప అన్నారు. మానసిక ఆరోగ్య అవగాహన సద స్సును డా.శిల్ప, డా.కవితా ప్రసన్న ఎండీ సైక్రియాట్రీ, జాతీయ మాన సిక ఆరోగ్య కార్యక్రమాన్ని జిల్లా ఆసుపత్రి ప్రొద్దుటూరు డీసీహెచ్ఎస్ కడప వారి ఆధ్వర్యంలో బృందా వృద్ధాశ్రమంలో ప్రెసిడెంట్ బాలసుబ్బయ్య, మేనేజర్ సుధారాణి నిర్వహించారు. ఈ సందర్భంగా డా.శిల్ప మాట్లాడుతూ నిద్రలేమి, తనలో తాను మాట్లాడుకోవడం, మతి మరుపు, ఒంటరితనంలా అనిపించడం లాంటి సర్వసాధారణంగా వృద్ధా ప్యం లో వస్తాయని వాటిని ఎలా అధిగమించాలో వివరించారు. మందులు అవసర మైన వారిని క్షుణ్ణంగా పరీక్షించి డా.కవిత ప్రసన్న ఉచితంగా మందులు ఇచ్చారు. కార్యక్రమంలో బృందా వృద్ధాశ్రమంలోని వృద్ధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్దుబాటు టీచర్లకు జీతాలు ఇవ్వాలి

కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 30, ప్రభాతవార్త:



సర్దుబాటు, బదిలీలు, పదోన్న తులు పొందిన ఉపాధ్యాయులకు గత 3 నెలల నుంచి జీతాలు ఇవ్వ దం లేదని వీరికి వెంటనే జీతాలు చెల్లించుటకు తగు చర్యలు తీసుకోవా లని ఏపీ ఉపాధ్యాయ సంఘం (ఏపీయూఎస్) జిల్లా అధ్యక్షులు పోగుల వెంకటరామిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కడప జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి తదుపరి జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డిని కలిసి అపస్ కడప జిల్లా శాఖ సభ్యులతో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సెల్‌ఫోన్లు ఉపయోగించరాదని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అయితే పాఠశాలల్లో ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వ హించుటకు, విద్యార్థుల బోధనకు సెల్‌ఫోన్ అవసరమైనందున ఈ ఉత్తర్వు లను ప్రభుత్వం ఉపసంహరించు కోవాలని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావ్యవస్థను నిర్వీ ర్యం చేసి 117 నంబరు జీవోను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, జిల్లా మీడియా ఇన్‌ఛార్జి బాలకృష్ణుడు, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, నాగరాజు, జిల్లా కార్య దర్శులు శ్రీనివాసులు, చంద్రమోహన్, రఘుప్రసాద్, చిన్నరెడ్డయ్య పాల్గొన్నారు.

## అమీర్‌బాబుకు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీ అక్కయ్య

కడప వైద్యవిభాగం, ఆగస్టు 30, ప్రభాతవార్త:



కోఆపరేటివ్ కాలనీలో ఉన్న తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్ బాబు కార్యాలయంలో బుధవారం ఆయ నకు బ్రహ్మకుమారీ డీకే సుశీల అక్కయ్య రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాం క్షలు తెలిపారు. కార్యక్రమంలో నగర ప్రముఖు లు అబ్దుల్ రాయల్ కరీముల్లా, సతీష్ పాల్గొన్నారు.

## సోదర సౌభ్రాతృత్వానికి మానవీయ విలువలకు ప్రతీక రక్షాబంధన్

కడప కార్పొరేషన్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

రాఖీ పౌర్ణమి సందర్భంగా కడప ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డికి జైభీమ్ మాల మహాసేన ప్రధాన కార్యదర్శి, వైఎస్ఆర్‌సీపీ కడప జిల్లా ఎగ్జిక్యూటీవ్ మెంబర్ చైతల్య, ఉపాధ్యక్షురాలు లావణ్యలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రాము, కడప మార్కెట్ యార్డు డైరెక్టర్ పల్లెకొండు సంపత్ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరుఅర్బన్ ఆగస్టు 30, ప్రభాతవార్త

సోదర సౌభ్రాతృత్వానికి, మానవీయ విలువలకు ప్రతీక రక్షా బంధన్ అని కులమతాలకు అతీతంగా సనాతన సంప్రదాయంను గుర్తు చేస్తూ సోదర సౌభ్రా తృత్వానికి విలువలకు ప్రతీకగా,ఆత్మరక్షణకు విజయానికి గుర్తుగా శ్రావణ మాసంలో పౌర్ణమినాడు రాఖి పండుగ జరుపుకుంటారని, ధర్మాన్ని రక్షిస్తూ విలువ లను పెంపొందించుకునేందుకు గుర్తుగా జరుపుకునే దీన్ని ధర్మం బంధనగా, విశ్వ మానవ కళ్యాణం కోసం స్త్రీపురుషులందరికి భగవంతుడే రక్షణ అవసరమని చెప్పే ఈ రక్షా బంధన్ యజ్ఞోపవీతం కావటంవల్ల దీన్ని జంధ్యాల పౌర్ణమిగా కుడా జరుపుకుంటారని బుధవారం స్థానిక విజయనగరం వీధి లోని ఓంశాంతి భవన్ నిర్వాహకురాలు బికే శాంత తెలిపారు. శ్రావణ పౌర్ణమి సంద ర్భంగా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాంరెడ్డి దంపతులకు, ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు రెడ్డి, కౌన్సిలర్ పిట్టబాలజీకి వారి నివాసాలలో బికే శాంత ఆత్మ స్మృతికి గుర్తుగా తిలకం దిద్ది, విజయానికి గుర్తుగారాఖీలు కట్టి నోరు తీపి చేశారు.

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతిరూపం రక్షాబంధన్ : ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రామాపురం ఆగస్టు 30, ప్రభాతవార్త

అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతి రూపం రక్షా బంధన్ అని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా రామాపురంలో శ్రీకాంత్ రెడ్డిని మహిళలు కలిసి నుదు టన బొట్టుపెట్టి , రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. జగనన్నే ఈ రాష్ట్రానికి రక్ష అని మహిళలు తెలిపారు. ఈ సంధర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లడుతూ మమతానురాగాలకు, ప్రేమానురాగాలకు ప్రతీకగా రక్షా బంధ న్ నిలుస్తుందన్నారు. సంస్కృతి, సాంప్రదాయ విలువలకు, పవిత్రతకు, సోదర ప్రేమ పటిష్టతకు నిదర్శనంగా, విజయానికి సంకేతంగా నిలుస్తుందన్నారు. మహిళల సంక్షేమం కోసం జగన్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దిశ చట్టం మహిళ లకు రక్షణ కవచంగా ఉందన్నారు.మహిళకు అన్ని రంగాలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత జగన్ ప్రభుత్వందే నన్నారు. రాఖీ పండుగ ప్రజల జీవితాలలో సుఖశాంతులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సంధర్భంగా నియోజక వర్గ ప్రజలకు,మహిళలుకు శ్రీకాంత్ రెడ్డి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి

కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

కాంప్లెక్స్ స్థాయిలో జరిగే ఒక్క రోజు సమావేశాలు సద్వినియోగం చేసుకోవాలని కడప మండల విద్యాశాఖాధికారి పాలెం నారాయణ సూచించారు. బుధవారం కడప నగరంలోని నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్ నందు కాంప్లెక్స్ సమావేశాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి నెలా చివరి వారంలో కాంప్లెక్స్ సమావేశాలు అక్కడ మీకు క్యాలెండరు ప్రకారం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కాంప్లెక్సు సమావేశంలో షెడ్యూలు ప్రకారం నిర్వహించినా ఇక్కడ శిక్షణ పొందిన విషయాలను తరగతి గదిలో అమలు చేయాలని అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని సూచించారు. అనంతరం షెడ్యూలు ప్రకారం కాంప్లెక్సు సమావేశాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్‌టీలు కృష్ణ, మురళీకృష్ణ, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## 31న షిరిడీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ట

కడప వైద్యవిభాగం, ఆగస్టు 30, ప్రభాతవార్త:



కడప నగరం పులివెందుల రింగ్ రోడ్డు బృందావన్ కాలనీ దగ్గర శ్రీసాయి సదన్ ఎన్‌క్లేవ్‌లో షిరిడీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ట గురు వారం జరుగుతున్నట్లు ఆయన ఆలయ నిర్వాహకులు రామచంద్రా రెడ్డి, నాగేంద్రప్రసాద్, రవికుమార్ రెడ్డి తెలిపారు. ఈనెల 31వ తేదీ ఉదయం నుంచి విగ్రహ ప్రతిష్టకు సంబంధించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని అనంతరం 9 గంటలకు కోదండ రామయ్య చెక్క భజన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. గురువవారం ఉదయం 3.34 గంటలకు సాయిబాబా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరుగుతుందని భక్తులం దరూ విచ్చేసి కార్యక్రమాలను తిలకించి శ్రీసాయిబాబా ఆశీర్వాదములు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవరుకు గాయాలు

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 30, ప్రభాతవార్త:



కమలాపురం మండలం గొల్ల పల్లి వద్ద బుధవారం గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ద్విచక్ర వాహ నంలో వెల్తున్న ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్ రమణకు తీవ్రగాయాలయ్యాయి. ఆయన వల్లూ రు మండలం అచ్చింద్రాయి పల్లెకు చెందిన వ్యక్తి ఘటన కు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బాబూ షూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ

### పుట్టా సుధకర్ యాదవ్

మైదుకూరు ఆగస్టు 30, ప్రభాతవార్త



బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మైదుకూరు మండలం వనిపెంట గ్రామంలో టీడీపీ ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. తెలుగుదేశం ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను గ్రామం లోని ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. నిరుద్యోగులకు నిరుద్యోగి బృతి కింద నెలకు 3వేల రూపాయలు, మహాశక్తి ద్వారా ఆడబిడ్డ నిధి పథకం పేరుతో 18 నుండి 59 సం''లు ఉన్న ప్రతి మహిళలకు ప్రతీ నెల 15వందల రూపాయలు, తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతున్న ప్రతీ ఒక్కరికి 15 వేల రూపాయలు, దీపం పథకం పేరుతో ఉచితం గా యేటా ఒక కుటుంబానికి 3గ్యాస్ సిలిండర్లు, అక్క చెల్లెమ్మలందరికి ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల గురించి వివరించారు. రాష్ట్రంలోని అన్నీ వర్గాల ప్రజల భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తు తెలుగుదేశంతోనే సాధ్యం అన్నారు. ఈ కార్య క్రమంలో మండల టిడిపి అధ్యక్షులు యం.సుబ్బారాయుడు (భీమయ్య) తోపాటు ఇస్మాయిల్, రామచంద్ర నాయుడు, వీరాజు, షబ్బీర్, జమాల్, శంకర్, జయ భారత్ రెడ్డి,పుట్టా ప్రభాకర్, మేకల బాబు, మిల్లు శీను, గంగరాజు, రమణ, ఓబు లేసు, సలీం భాష, సుబ్బరాయుడు, సాంబ,లక్ష్మి నారాయణ రెడ్డి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తంతి దొంగిలించారని పోలీసులకు ఫిర్యాదు

సంబేపల్లి ఆగస్టు 30, ప్రభాతవార్త

మోటకట్ల గ్రామం సబ్ స్టేషన్ సమీపంలో పెదినే కాలువ సుజాతపాలంలో మామిడి చెట్లకు చుట్టూ వేసుకున్న కూసాలు తంతిను గుర్తుతెలియని వ్యక్తులు కూసాలు విరగకొట్టి తంతిని తీసుకెళ్లారని బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు మోటకట్ల గ్రామం రోడ్డువారిపల్లికి చెందిన సుజాత మోట కట్ల గ్రామం సర్వే నెంబర్ 468లో తన 30 సెంట్లు భూమికి చుట్టూ కంచ వేసుకుని అందులో మామిడి చెట్లు టెంకాయ చెట్లు నాటుకొని చిన్నపాటి రేకుల షెడ్డు వేసుకొని అందులో యేసు ప్రభువు ప్రార్థనలు చేసుకుంటున్నట్లు తెలిపారు. 30 సెంట్లు భూమిలో మొక్కలు నాటుకొని రెండు సంవత్సరాలుగా నీరు పోసుకొని కాపాడు కుంటున్నట్లు తెలిపారు. ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కూసాలు విరగ్గొట్టి తంతే తీసుకెళ్లారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## రక్త సంబంధానికి ప్రతీక రక్షాబంధన్

రాయచోటి, ఆగస్టు 30, ప్రభాతవార్త



రాయచోటి పట్టణంలో శ్రావణ పౌర్ణమి సందర్భంగా బుధవారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపు కున్నారు అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల అనుబంధాలకు ప్రతీక ఈ రక్షాబంధన్ అన్నగా తమ్ముడిగా ఆడబిడ్డకు ఏ కష్టం వచ్చినా నేను న్నాను అనే భరోసానే ఈ రాఖీ పండగ దీనితో రక్త సంబంధాలు బలపడతాయి నాన్న నా తమ్ముడు అనే బంధాలు ప్రేమానురాగాలు ఎప్పటికీ నిలిచి పోతాయి కాబట్టి ప్రతి ఏటా శ్రావణ పౌర్ణమి రోజున రాఖీ పండుగను అన్న దమ్ములు ఆడబిడ్డలు ఘనంగా జరుపుకున్నారు పట్టణంలో పలుచోట్ల ఆడపడుచు లందరూ ఎంతో ఆప్యాయతతో తమ సోదరులకు రాఖీ కట్టి దీవెనలు పొంది ఒకరి నొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు

## టిటిడి ఆధ్వర్యంలో శ్రీ శివరామాలయంలో రాఖీ పౌర్ణమి

రాయచోటి ఆగస్టు 30, ప్రభాతవార్త



రాయచోటి పట్టణం కొత్తపేట లోని శ్రీ శివరామాలయంలో శ్రావణ మాసం పౌర్ణమి సందర్భంగా బుధ వారం రాఖీ పండుగ ఘనంగా నిర్వ హించారు. తిరుమల తిరుపతి దేవ స్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం ఆఫీసర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.మాస్టర్ భజన గురువు తుమ్మ ల హరి నాథ్ సౌజన్యలో రాఖీ పండుగ విశిష్టత, రక్షాబంధన్, పండుగ పూజా విధానము వివరించడంతో పాటు, భారతదేశ ములో హిందువులు భక్తి భావంతో ఈ పండు గను, శ్రద్ధతో జరుపుకోవాలని భక్తులకు తెలియ చేయడం జరిగింది. అన్నా చెల్లెళ్ల అనుబంధం, విద్యార్థినులు ఒకరికొకరు రాఖీ రక్ష్యా కట్టుకోవడం వల్ల కలిగే ఉపయోగ, ఒకరికొకరు రాఖీ కట్టే అలవాటు చేసుకోవాలని తెలిపారు. నీకు నేను నాకు నీవు నేను నీవు మనందరం ఈ దేశానికి రక్ష అని తెలియ చేయడం జరి గింది. కార్యక్రమంలో మహిళా భజన బృందం సభ్యులు భక్తి గీతాలు ఆలపిం చా రు. ఈ సందర్భముగా ఆలయ చైర్మన్ వీర నాగయ్య, తీర్థ ప్రసాదాలు, అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రిటైర్ టీచర్ భాస్కర్ రెడ్డి, రాజ శేఖర్, వసంతరాయులు, రామజనేయులు, రెడ్డెమ్మ, ఆదెమ్మ, అరుణ, పాల్గొన్నారు.

## రాయలసీమ ఉర్దూ పద్యాల పరిశోధనకు డాక్టరేట్

కురబలకోట, ఆగస్టు 30 ప్రభాతవార్త:



రాయలసీమలో ఉర్దూ పద్యంపై పరిశోదనకు గానూ అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం అంగళ్ళుకు చెందిన ఎ.షబ్బీర్‌బాసాకు ఎస్వి యూనివర్శిటి డాక్టరేట్ ప్రధానం చేసింది. ఇతను ఉర్దూ విభాగాదిపతి డాక్టర్ మహమ్మద్ఇస్సార్ అహమ్మద్ పర్యవేక్షణలో రాయలసీమలో 1960 తరువాత ఉర్దూపద్యం అనే అంశంపై పరిశోదన నిర్వహించారు. ప్రతిభకనపరిచిన ఇతనికి పిహెచ్‌డి ప్రధానం చేసింది. షబ్బీర్‌బాషా నిరుపేద కుటుంబానికి చెందిన వారు. చిన్నప్పటి నుంచి చదువులో రాణిస్తున్నాడు. ఎస్‌వి యూనివర్శిటిలో ఎంఎ ఉర్దూ కోర్సు అభ్యసిం చారు. ఇతను చదివిన ప్రతి పేజీలో అమ్మానాన్న కష్టం కనిపించింది. యూని వర్శిటిలో గోల్డుమెడల్ సాధించారు. ఇతను గుంటూరు, ఆచార్య నాగా ర్జున యూని వర్శిటిలో అతిధి ఆచార్యులుగా ఉర్దూ బోధకులుగా పనిచేస్తున్నారు. డాక్టరేట్ రావడం పట్ల కుటుంబసభ్యులు, మిత్రులు, గ్రామస్థులు అభినందించారు.

## మాడిఫైడ్ సైలెన్సర్ తొలగించండి

### ట్రాఫిక్ ఎస్ఐ ఎన్.ఎండి రఫీ

రాయచోటి ఆగస్టు 30, ప్రభాతవార్త



రాయచోటి పట్టణంలో ద్విచక్ర వాహనాలకు గల మాడిఫైడ్ సైలెన్సర్ తొలగిం చుకోవాలని యజమాను లకు ట్రాఫిక్ ఎస్ఐ ఎన్ ఎం డి రఫీ తెలియజేశారు రాయచోటి పట్టణం లో బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనాల తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా మాడిఫైడ్ సైలెన్సర్ వల్ల అధిక శబ్దం రావడం శబ్ద కాలుష్యం పెరుగుతుందని యజమానులకు తెలియజేసి వారికి జరిమానా విధించారు ఇకపై మాడిఫైడ్ సైలెన్సర్ ఉండకూడదని హెచ్చరించారు వాహనాల అన్ని రకాల ధ్రువపత్రాలను పరిశీలించారు లేని వారికి జరిమానా విధించారు ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ రూల్స్ పాటిం చాలని ఎస్ఐ సూచించారు వాహనాల వేగం తగ్గించడానికి రద్దీ రహ దారుల్లో స్టిక్కర్ ట్రైల్లను ఏర్పాటు చేశారు పట్టణంలో ట్రాఫిక్‌ను నియంత్రించడంలో ఎస్పై అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు

## కలియుగం పట్టణంలో సగం సినిమా చిత్రీకరణ పూర్తి

కడప ఆగస్టు 30, ప్రభాతవార్త



నాని మూవీ వర్క్స్ అధ్వర్యంలో విశ్వ కార్తిక్, ఆయూషి పటేల్ నటీ నటులు జంటగా నటిస్తున్న కలి యుగం పట్టణంలో సినిమా షూటింగ్ నేటితో సగ భాగం పూర్తి అయ్యిందని సినిమా నిర్మాత, కందుల గ్రూప్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) తెలిపారు. ఈ సందర్భంగా నేడు కడప నగరంలోని రాజీవ్ పార్క్ లో కొన్ని సన్నవేశాలను తెరకెక్కించిన సంద ర్భవా వారు మాట్లాతూ నేటితో సగం సినిమా చిత్రీకరణ పూర్తి అయ్యిందని నవంబర్ నెలలో సినిమాను ప్రేక్షకులకు విడుదల చేస్తామని తెలుపుతూ, సినిమా యెక్క సారాంశం తల్లి ప్రేమ, అనురాగాలు లేని ఒక కొడుకు జీవితం ఎలా ఉంటుందో ఈ సినిమా సారాంశం అని తెలియజేస్తూ, మంచి కుటుంబ సమేత కథా చిత్రమని, సినీ పరిశ్రమలో మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్న పాడింగ్ అక్టర్స్ లను ఈ సినిమా లోఉన్నారని తెలియ జేశారు. కార్యక్రమంలో సినిమా కథా స్క్రీన్ ప్లే, దర్శకత్వం శ్రీ రమాకాంత్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ చరణ్ మాధవ నేని, స్వరాలు సమ కూర్చిన వారు చంద్ర బోస్, భాస్కర భట్ల , ఎడిటర్ గ్యారీ, చిత్రం మేనేజర్ రవి గారు,కళాశాల అడ్మి నిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ పి. ప్రేమ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీ రామ్ ప్రకాష్ రెడ్డి , సినిమా కార్య నిర్వాహక సిబ్బంది పాల్గొన్నారు.

## గిడుగు రామ్మూర్తి అవార్డు అందుకున్న మొగలిచెండు సురేష్



వైవీయూ ఆగస్టు 30, ప్రభాతవార్త

తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి పురస్కారాన్ని కడపకు చెందిన మొగలిచెండు సురేష్ అందుకున్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనకు అవార్డు ప్రదానం చేశారు. అధికార భాష సంఘం అధ్యక్షులు విజయబాబు, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు, మీడియా చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అవార్డును ప్రదానం చేసిన వారిలో ఉన్నారు.

## ఓటరు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### డిఆర్ఓ సత్యనారాయణరావు

గాలివీడు ఆగస్టు 30, ప్రభాతవార్త



ఓటరు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అన్నమయ్య జిల్లా డీఆర్‌వో వైఎస్‌వీకేజీఎల్ సత్యనారా యణరావు బీఎల్ఓలకు సూచిం చా రు. బుధవారం మండలంలోని గాలి వీడు టౌన్, గోరాన్ చెరువు గ్రామ పంచాయతీలోని కుమ్మరపల్లెలో 175,179, 184,202 పోలింగ్ కేంద్రాల ఓటరు జాబితాను ఆయన పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రెండు ప్రాం తాల్లో ఓటు ఉన్న, చనిపోయిన వారి పేర్లను తొలగించాలన్నారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించి ఓటుకు దరఖాస్తు చేయించాలన్నారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ జాబితాలో తప్పొప్పులను పరిశీ లించా లన్నారు. కార్యక్రమంలో ఆర్.ఐ బాలాజీ, విఆర్ఏలు, బీఎల్ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించండి : డిఇఒ

రాయచోటి ఆగస్టు 30, ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలో పదో తరగతి పరీక్ష ఫెయిల్ అయిన విద్యార్థులు 2024 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలు రాయడానికి విద్యార్థులు ఫీజు చెల్లించాలని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం తెలిపారు మూడు అంతకంటే ఎక్కువ సబ్జెక్టులకు 125 రూపాయలు. మూడు సబ్జెక్టుల వరకు నూట పది రూపా యలు, మైగ్రేషన్ సర్టిఫికేట్ కావలసినవారు 80 రూపాయలు చెల్లించాలన్నారు. విద్యార్థులు ఈనెల 30వ తేదీ లోపల ఎలాంటి అపరాధ రుసుము లేకుండా చెల్లించవచ్చున్నారు అలాగే సెప్టెంబర్ 15 వరకు అయితే అపరాధ రుసుము 50 రూపాయలు, సెప్టెంబర్ 20 వరకు అపరాధ రుసుము 200 రూపాయలు, సెప్టెంబర్ 25 వరకు 500 రూపాయలు అపరాధ రుసుము, సెప్టెంబర్ 30 వరకు స్కూల్ లాగిన్ ద్వారా ఆన్లైన్లో ఎం ఆర్ మరియు అదనపు పత్రములు సబ్మిట్ చేయవలెనని విద్యాశాఖ అధికారి పురుషోత్తం తెలిపారు.

## సానిపాయ ఒంటిల్లులో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం

వీరబల్లి ఆగస్టు 30, ప్రభాతవార్త



మండలంలోని సానిపాయ ఒంటిల్లులో ఫ్యామిలీ డాక్టర్ కార్య క్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్యాధి కారిని జి మనిషా బుదవారం నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో ఆమె ప్రజలకు రక్త పరీక్షలు చేశారు. బీపీ, షుగర్ పేషంట్స్ కు, గర్భిణీ మహిళలకు, రక్తహీనత ఉన్న ప్రజలకు, పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది. అనంతరం హోమ్ విసిట్ లో భాగంగా అంచలవారిపల్లెలోని పి.యన్.సి రామక్క ఇంటికి వెళ్లి రక్త పరీక్షలు చేసి ఇంటి వదిన మందులు ఇవ్వడం జరిగింది. అనంతరం బేబీ కేర్ గురించి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. బేబీ కేరింగ్ గురించి క్లుప్తంగా వివరించారు. తల్లి పాలు గురించి వివరించారు. తల్లి అభద్రత భావాలు పోయేట్లు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సరోజ, యం.ఎల్.హెచ్.పి సరిత, ఏ యన్.యం.రాధ, యాప్.డి.సి కోర్డినేటర్ స్వామి, డి.ఈ.ఓ మోహన్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షం కోసం ఎదురు చూపు

వీరబల్లి ఆగస్టు 30, ప్రభాతవార్త

నిండు వేసవిని తలపించే రీతిలో కాస్తున్న ఎండ తీవ్రతకు జనం తల్లి వెళ్ళిపోతున్నారు ఈ ఎండ దెబ్బకు బోర్లు, బావులు, చెరువుల్లోడు నీరు ఇంకి పోతున్న నేపథ్యంలో ఓ మేఘమా జాలి చూపమా అంటూ రైతులు ఆకాశం వైపు చూస్తూ వేడుకుంటున్నారు ప్రస్తుతం వేరుశనగ పంట వర్షపాతం వల్ల పూర్తిగా కోల్పోయారు అదేవిధంగా గతంలో కురిసిన వర్షాలకు గత నాలుగేళ్లుగా చెరువులు నిండి పొంగి ప్రవహించాయి. దీంతో వ్యవసాయ సాగుకు తాగేందుకు నీరు పుష్కలంగా లభించాయి కానీ వర్షాలు పడకపోవడంతో భూగర్భ జలాలు అడు గంటి పోతూ సాగుకు తాగేందుకు నీరు సమస్య తలెత్తుతుందని రైతులు ప్రజలు వాపోతున్నారు గతంలో ఎన్నడూ లేనివిధంగా మండలంలో కరువు పరిస్థితులు తలెత్తుతున్నాయి రైతులు సాగు చేసిన పంటలకు నీటి కొరత ముంచుకొస్తుందని ఆందోళన -వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా వరుణ దేవుడు కరుణిస్తే రైతులు ప్రజలు సంతృప్తిగా ఉంటారని చెప్పవచ్చు

## నేను ఎప్పటికీ వైసిపి కార్యకర్తనే

### వార్డు మెంబర్ ఆకుల శేఖర్

మైదుకూరు ఆగస్టు 30, ప్రభాతవార్త



నేను ఎప్పటికి వైస్సార్సీపీ కార్యకర్తనే అని తిప్పిరెడ్డిపల్లి 4వ వార్డు మెంబెర్ ఆకుల శేఖర్ అన్నా డు. మైదుకూరు మండలం తిప్పిరెడ్డి పల్లి గ్రామ పంచాయతీ 4వవార్డ్ నెంబర్ గా గెలిచాను. నేను నా పని నిమిత్తం వనిపెంటకు వెళ్ళుతుంటే వనిపెంట దగ్గర టీడీపీ ఇంచార్జి మీభవిష్యత్‌కు నేనే గ్యారెంటీ పోగ్రామ్ జరుగు తున్నది. అప్పుడు తిప్పిరెడ్డిపల్లి టీడీపీ నాయకుడు నా బైక్ కు అడ్డుగా వచ్చి మాట్లాడదాం అన్నాడు. మా ఊరు అతను అని బైక్ అపి ఉన్నాను.నన్ను లాక్కొని వెళ్లి సుధాకర్ యాదవ్ దగ్గరికి తీసుకోని వెళ్లి కండువా వేపించాడు. నేను గెలిచింది 4వవార్డ్ కానీ వారు 3వవార్డ్ పెట్టి రాసారు అవ్వన్నీ అపద్దాలు నేను మా పార్టీ నాయకులను ఎవ్వరిని విమర్శలు చెయ్యలేదు వాళ్ళు మా ఇంట్లో వాలంటీర్ కూడా ఇచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమలలో నేను క్రియ శీలకంగా పాల్గొంటు న్నాను. నేను ఎప్పటికి వైస్సార్ సీపీ పార్టీ కార్యకర్తను నేను వైస్సార్సీపీ పార్టీ ని వదిలే ప్రసక్తే లేదని తెలియ చేస్తున్నాను.

## ఉచిత ఐ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి : ఎంపీపీ

వీరబల్లి ఆగస్టు 30, ప్రభాతవార్త



రాజంపేటలోని ఆకేపాడులో ఎస్టేట్ నందు జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శంకర్ నేత్రాలయ అనుభవజ్ఞులైన డాక్టర్లు చే జరిగే ఉచిత కంటి పరీక్షలను వీరబల్లె మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. అలాగే ఎవరైనా కంటి పరీక్షలు చేయించదలచుకోవాల్సిన వారు కొన్ని గ్రూపులుగా వస్తే వారికి వీరబల్లి మండల కేంద్రం నుండి ఉచిత వాహనం ఏర్పాటు చేస్తానని తెలిపారు

## రక్తదానం - ప్రాణదానంతో సమానం

### మే ఐ హెల్ప్‌యు ఫౌండేషన్

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 30, ప్రభాతవార్త



గాంధీ రోడ్డు లోని కేవిఅర్ హాస్పిటల్లో అనీమియా వ్యాధి కారణంగా చికిత్స పొందు తున్న రామసుబ్బారెడ్డికి ఓ పాజిటివ్ పాజిటివ్ రక్తం అవసరం కాగా వారు మేఐహెల్ప్యూ ఫౌండే షన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈశ్వర్ అనే వ్యక్తి చేత ఓ పాజిటివ్ రక్తదానం చేయించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,భరత్ కుమార్ రెడ్డి (తెలుగు యువత అధ్యక్షుడు), భార్గవ్ సాయి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.రక్త దాత అయినటువంటి ఈశ్వర్ కు,ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావుకి మరియు ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎవరికైనా రక్తం అవసరం పడితే 8297253484, 9000879801 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

# మన ఎమ్మెల్యేని ఇంకోసారి ఆశీర్వదించండమ్మా

– ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి



తంబళ్లపల్లె, ఆగస్టు 30, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం జుంజురపెంట పంచాయతీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చొరవతో దీటైన అభివృద్ధి సాధించిందని మరో మారు ఆశీర్వదించాలని ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి మహిళలను కోరారు. బుధవారం పల్లెబాట కార్యక్రమం సర్పంచ్ చెండ్రాయుడు ఆధ్వర్యంలో పంచాయతీలోని బురుజుపల్లిలో నిర్మించిన రూ.9లక్షలతో సీసీ రోడ్లు, పలు అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఏ గ్రామానికి వెళ్లినా పంచాయతీలో జరిగిన అభివృద్ధి పనులు తాండవించడం విశేషం. గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. ఈ గ్రామానికి వెళ్లినా పంచాయతీలో జరిగిన అభివృద్ధి పనులు తాండవించడం విశేషం. గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు, అధికారులకు ఘన స్వాగతం పలకడంతో పాటు మేము ఇంత అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యేతో పాటు సర్పంచ్, ప్రజాప్రతినిధులకు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుంట్ల సురేంద్ర, ఎంపీటీసీ రెడ్డప్ప, మాజీ సర్పంచ్ వైవీ రమణారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ చెన్నకేశవరెడ్డి, సింగల్ విండో ఛైర్మన్ భార్గవరెడ్డి, గంగిరెడ్డిపల్లె మహేశ్వర్‌రెడ్డి, చెన్నక మల్లికార్జున, పద్మశాలి సంఘం రాష్ట్ర డైరెక్టర్ సురేంద్రనాథ్, ఎంపీడీవో సురేంద్రనాథ్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఏఈలు అశోక్, హరినాథ్, సుజాత, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, కార్యదర్శులు నరసింహులు, మధు, వీఆర్వో విశ్వంభరదర నాయుడు పాల్గొన్నారు.

# కలికిరిలో రైల్లు నిలిపేలా చర్యలు తీసుకోవాలని మాజీ సీఎం కిరణ్‌కు వినతి



కలికిరి, ఆగస్టు 30, ప్రభాతవార్త:

కలికిరి మండల కేంద్రంలో ఉన్న రైల్వే స్టేషన్‌లో నిలబడడం లేదని, దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నమయ్య జిల్లా విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి చింతపర్తి మహేష్ బుధవారం మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కలికిరిలో కదిరిదేవరపల్లె-తిరుపతి, తిరుపతి-కదిరిదేవరపల్లె, అకోలా-తిరుపతి, తిరుపతి-అకోలా, అమరావతి-తిరుపతి, మధురై-కాచిగూడ, నాగర్‌కోయిల్-ఛత్రపతి శివాజీ మహరాజ్ రైళ్లు నిలపడం లేదన్నారు. కలికిరి మండలంలో రాష్ట్ర, జాతీయ సంస్థలు జేఎన్‌టీయూ, సైనిక్‌స్కూలు, సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, పలు కేంద్రాలుండడంతో రైలు ప్రయాణం ప్రయాణికులకు ముఖ్య అవసరంగా మారిందన్నారు. దీంతో కలికిరిలో రైల్లు ఆగే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీ సీఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుట్టపాలెం నాయకులు బీవీ రమణ, పలువురు ప్రయాణికులు పాల్గొన్నారు.

# దస్తావేఖర్ల పొట్టకొట్టే విధానాన్ని రద్దు చేసుకోవాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంగేరి నందా



మదనపల్లె, ఆగస్టు 30 ప్రభాతవార్త :

దస్తావేఖర్ల పొట్టలు కొట్టే నూతన విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంగేరి నందా తెలిపారు. బుధవారం మదనపల్లె సబ్‌రిజిష్టర్ కార్యాలయం ఎదుట దస్తావేఖరులు పెన్‌డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల రిజిస్ట్రేషన్ల శాఖలో తీసుకువచ్చిన ప్రైమ్ 2.0 విదానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. ప్రైమ్ నూతన విదానం వల్ల కక్షదారులే స్వయంగా వెళ్ళి రిజిస్ట్రేషన్‌లు చేసుకునే పద్దతి వలన రాష్ట్రంలో వేలాది మంది దస్తావేఖరులు, స్టాంపు రైటర్లు, డిటిపి ఆపరేటర్లు ఉపాధి అవకాశాలు కోల్పోతారన్నారు. ప్రభుత్వం దీనిని దృష్టిలో ఉంచుకొని రిజిస్ట్రేషన్ శాఖలో తీసుకువచ్చిన నూతన విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈపెన్‌డౌన్ కార్యక్రమం రెండవరోజు గురువారం కూడా కొనసాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో దస్తావేఖర్ల సంఘం మదనపల్లె అధ్యక్షులు రఘు, గుణశేఖర్, రంగు రాజేంద్ర, బాబు,నూర్‌మహమ్మద్, శివకుమారి, తాహీర్, వెంకటేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మున్సిపల్ సాధారణ సమావేశం

మదనపల్లె, ఆగస్టు 30 ప్రభాతవార్త :

మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం గురువారం ఉదయం 11గంటలకు జరుగుతుందని ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు గురించి చర్చించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రజాసమస్యలపై కూడా చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి కౌన్సిలర్లు, అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

# మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన నాయకులు



రామసముద్రం, ఆగస్టు 30 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని మండల బిజెపి నాయకులు బుధవారం కలికిరిలో కలిశారు. వీరంతా మండల బిజెపి అధ్యక్షులు నాగభూషణం శెట్టి ఆధ్వర్యంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా పనిచేసినపుడు మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. బిజెపిలో కార్యవర్గ సభ్యులు కావడంతో పార్టీని అభివృద్ధి బాటలో రాణిస్తారని తెలిపారు. కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రామసముద్రం మండలం అంటేనే నాకు ప్రత్యేకమైన అభిమానమని కొనియాడారు. మా తండ్రిగారి కాలం నుంచి మాకు మండలంలో పరిచయాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నాగభూషణంశెట్టి, ప్రధాన కార్యదర్శి వీరకుమార్‌నాయుడు, యువమోర్చా మండల అధ్యక్షులు చలపతి, బిజెవైఎం గంగరాజు, కార్యదర్శి శేఖర్, ఉపాధ్యక్షులు శివ, రాజేష్, సెక్రటరీ సుబ్రమణ్యంనాయుడు, నగేష్,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బైకును ఢీ కొన్న ఆటో

రామసముద్రం, ఆగస్టు 30 ప్రభాతవార్త:

మండలంలో ఆటో బైకును ఢీ కొని యువకునికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం చోటు చేసుకొంది. ఇందుకు సంబంధించిన వివరాలిలావున్నాయి. రామసముద్రం మండలం నడింపల్లెకు చెందిన బొంపల్లి గ్రామానికి చెందిన వెంకటప్ప కుమారుడు గంగాధర్(25)బైకులో సొంత పనిపై నడింపల్లెకు వెలుతుండగా బైకుని ఆటో ఢీ కొని తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు 108కు సమాచారం అందించడంతో బాదితున్ని రామసముద్రం ప్రభుత్వాసుపత్రికి తరలించి మెరుగైన వైద్యంకోసం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# పల్లెబాటలో సమస్యలు గుర్తింపు



కురబలకోట, ఆగస్టు 30 ప్రభాతవార్త:

పల్లెబాటలో అర్హులను గుర్తించడమే కాకుండా సమస్యలపై అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పరిష్కరిస్తున్నారు. బుధవారం దాదంవారిపల్లె పంచాయితీ, కడపక్రాస్ పంచాయితీల్లో పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కోసువారిపల్లెలో వెళ్ళి ఎగువగొల్లపల్లె వద్ద రూ.1.10లక్షలు వేసిన తారురోడ్డుకు శిలా ఫలకం ఆవిష్కరించారు. పరదేశిపల్లె, మద్దలయ్యగారిపల్లె, తూపల్లె, పులగూరవాండ్లపల్లె, పడమర హరిజనవాడ, కడపక్రాస్ గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమస్యలను గురించి గ్రామస్థులు వారి దృష్టికి తెచ్చారు. అర్హులైన వారిని గుర్తించి నోట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దస్తగిరిసాబ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్‌బికె ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఉమాపతిరెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, జివిఎస్ ఈశ్వర్‌రెడ్డి, అధికారులు దిలీప్‌కుమార్, వెంకటేష్, నీరజ, రాధ, వెంకటరెడ్డి, సుగుణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యాప్రమాణాల పెంపుకు కృషి చేయాలి



కురబలకోట, ఆగస్టు 30 ప్రభాతవార్త:

విద్యాప్రమాణాల పెంపుకు హెచ్‌ఎంలు కృషి చేయాలని రిటైర్డు ఎస్ఈఇఆర్‌టి మురళి అన్నారు. బుధవారం మండలంలోని గోల్డన్‌వ్యాలీ ఇంజనీరింగ్ కళాశాలలో సత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల ప్రధానోపాధ్యాయులకు నాయకత్వ శిక్షణ తరగతులను పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌ఎంలు పాఠశాలల్లో ధ్యానం నిర్వహించి సవాల్స్‌ను అదిగమించేందుకు కృషి చేయాలన్నారు. డిపిఓ ధనలక్ష్మి మాట్లాడుతూ హెచ్‌ఎంలు మంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాలని కోరారు. డివైఈఓ క్రిష్ణప్ప మాట్లాడుతూ విద్యార్థులను ప్రాథమిక పాఠశాల స్థాయినుంచే మంచి నాయకులుగా తయారు చేయాలని కోరారు.కార్యక్రమంలో సమన్వయకర్తగా కురబలకోట ఎండిఓ ద్వారకనాథ్ వ్యవహరించారు. ఎంఈఓలు శ్రీనివాసులు, రాజగోపాల్, ప్రభాకర్‌రెడ్డి,నాగసుబ్బారాయుడు పాల్గొన్నారు.

# మాజీ మర్కెఫెడ్‌ఛైర్మన్ నల్లారి తిమ్మారెడ్డిని పరామర్శించిన డీసీఎంఎస్ ఛైర్మన్



పీలేరు, ఆగస్టు 30 ప్రభాతవార్తః

కలికిరిలో మాజీ మార్కెఫెడ్ ఛైర్మన్ నల్లారి తిమ్మారెడ్డిని బుధవారం డీసీఎంఎస్ ఛైర్మన్ , పీలేరు నియోజకవర్గ పరిశీలకులు సహదేవరెడ్డి కలికిరిలోని తమ స్వగృహంలో పరామర్శించారు. ఆరోగ్యవిషయాలు, యోగ క్షేమాలు తెలుసుకున్నారు.అనంతరం పార్టీ అభివద్దికి సలహాలు సూచనలు తెలియజేశారు. డీసీ ఎంఎస్ ఛైర్మన్ వెంట నాయకులు పాల్గొన్నారు.

# నల్లారి తిమ్మారెడ్డిని పరామర్శించిన డీసీఎంఎస్ ఛైర్మన్



కలికిరి, ఆగస్టు 30, ప్రభాతవార్త:

రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ ఛైర్మన్ నల్లారి తిమ్మారెడ్డిని బుధవారం డీసీఎంఎస్ ఛైర్మన్ పీలేరు నియోజకవర్గం పరిశీలకులు సహదేవరెడ్డి పరామర్శించారు. ఇటీవల తిమ్మారెడ్డి ప్రమాదవశాత్తు కిందపడడంతో గాయాలయ్యాయి. దీంతో సమాచారం తెలుసుకున్న సహదేవరెడ్డి తిమ్మారెడ్డిని పరామర్శించారు. ఆయన వెంట కలికిరి మండలం కోఆప్షన్ మెంబర్ రిజ్వానుల్లా, వైసీపీ నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి, నాయకులు మద్దిరాళ్ల మల్లికార్జున, పలువురు పాల్గొన్నారు.

# నూతన వాలంటీర్లకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేత



మైదుకూరు ఆగస్టు 30, ప్రభాతవార్త

మైదుకూరు మున్సి పాలిటీ పరిధిలోని 11 సచివా లయంలో ఖాళీగా ఉన్నటు వంటి వాలంటీర్ల పోస్టు భర్తీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూత నంగా తీసుకోబడిన వాలంటీర్లకు మున్సిపల్ ఛైర్మన్ మాచనూరు చంద్ర ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కొత్తగా తీసుకోబడిన వాలం టీర్లు ప్రజలకు సహకరించాలని ఏదన్న అవసరం పడితే వాళ్ళని తిప్పుకోకుండా పని చేసి పెట్టాలని అందరితో బాగా నడుచు కోవాలని ప్రభుత్వానికి మున్సిపాలిటీకి మంచి పేరు తేవాలని కోరారు. నూతనంగా ఎన్నుకోబడిన వాలంటీర్లకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రంగస్వామి, పిల్లి నాగయ్య, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

– ప్యానల్ అడ్వకేట్ గఫార్ సాహెబ్



తంబళ్లపల్లె, ఆగస్టు 30, ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్ కోర్టు ప్యానల్ అడ్వకేట్ గఫార్ సాహెబ్ సూచించారు. బుధవారం తంబళ్లపల్లె పోలీసు స్టేషన్‌లో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని ప్రజలు చట్టాలపై అవగాహన లేక పోలీసు స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరిగి నష్టపోతున్నారని తెలిపారు. ప్రతి వ్యక్తి చట్టాలను అవగాహన చేసుకుంటే చిన్న చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించుకునే ఆస్కారం ఉందన్నారు. ముఖ్యంగా మహిళలు తమ హక్కులు, చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి తమపై జరిగే లైంగిక వేధింపులు తదితర సమస్యలను చట్టపరంగా పరిష్కరించుకోవచ్చని హితవు పలికారు. అదే విధంగా కోర్టుల పరిధిలో జరిగే లోక్‌అదాలత్‌ల ద్వారా తమకు సంబంధించిన సివిల్, తదితర కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవడానికి చట్టాలపై అవగాహన ముఖ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ రెడ్డప్ప నాయక్, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాకు రాజకీయ నాయకుల సమావేశం



కురబలకోట, ఆగస్టు 30 ప్రభాతవార్త:

ఓటర్ల జాబితా రూపకల్పనకు బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రత్యేక అధికారి సందీప్‌కుమార్ మాట్లాడుతూ తప్పులు లేని ఓటర్ల జాబితాకు రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. ఏవైనా మార్పులు, చేర్పులపై అభ్యంతరాలు ఉంటే క్లైమ్‌లు అందజేస్తే విచారణ జరుపుతామన్నారు. బిఎల్ఓలు ఓటర్ల జాబితాను పక్కాగా నిర్వహించేలా చూడాలన్నారు.సమావేశంలో తహశీల్దార్ భీమేశ్వర్‌రావు, అఖలపక్ష నాయకులు రుద్రాబాలక్రిష్ణ, ఎంపిటిసి ఎరసానుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నివర్గాల అభివద్దే సీఎం జగనన్న ఆశయం

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



పీలేరు, ఆగస్టు 30 ప్రభాతవార్తః

అన్ని వర్గాల అభివద్దే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని పీలేరు ఎమ్మెల్యే అన్నారు. బుధవారం మండలంలోని కాకులారంపల్లె పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి గడిచిన నాలుగున్నర సంవత్సర కాలంలో వివిధ అభివద్ది సంక్షేమ పతకాలు ప్రజలకు అందించారు. మరోసారి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ని ఆశీర్వదించి సీఎం చేయాలని కోరారు. రాష్ట్ర సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. అనంతరం సీఎం చిత్రపటాని పాలాభిషేకం నిర్వహించారు.ఈనెల 11న అమలాపురంలో సున్న వడ్డీ పథకాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు, అందులోబాగంగా రాష్ట్రంలో ఉన్నటువంటి వైఎస్సార్ క్రాంతి పథకంలో పనిచేస్తున్న 4639 మంది సిబ్బందికి మూలవేతనంపై 23 శాతం ఇంక్రిమెంటు కల్పించడంతో నియోజకవర్గంలోని వైఎసా స్ర్ క్రాంతిపథకం సిబ్బంది, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతులు మీదుగాసీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకు సహదేవరెడ్డి , జడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి ,ఏఎంసీ ఛైర్మన్ యల్లయ్య, వైస్ ఛైర్మన్ రమేష్‌రెడ్డి , సర్పంచిలు హరని,హబీబ్‌బాషా, జగన్‌మోహన్‌రెడ్డి,ఎంపీ పీప ఉదయ్, ఏఎంసీ డైరెక్టర్ కాలనీ చిన్న, మాజీ సర్పంచి హుమయూన్ ఎంపీటీసీ బిందు, నాయకులు సురేష్‌కుమార్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

పీలేరు, ఆగస్టు 30 ప్రభాతవార్తః



పట్టణంలోని చిరువ్యాపారస్తురాలు మల్లికా రక్షా బంధన్ సందర్భంగా పీలేరు అర్బన్ సీఐ మోహన్‌రెడ్డికి అన్న చెల్లెలు బంధంగా ఉండేందుకు సీఐకి రాఖీ కట్టింది. అలాగే పట్టణంలోని ప్రతి అన్న చెల్లెలు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు.

# బడిఈడు పిల్లలు బడిలో చేర్పించాలి

దువ్వూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త:

5 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలున్న బడిఈడు పిల్లలను పాఠశాల్లో చేర్పించాలని ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో విద్యాశాఖకు సంబంధించి సంక్షేమ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిఈడు పిల్లలు బడిలో ఉండాలని 5 నుంచి 15 సంవత్సరాల లోపు ఎక్కడైనా ఉంటే వారిని పాఠశాలలో చేర్పించే బాధ్యత సంక్షేమ కార్యదర్శులదే అన్నారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, ఆరోగ్యం, మనబడి, నాడు-నేడు, పనుల పురోగతిపై చర్చించారు. ముందుగా బడిఈడు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలు మధ్యాహ్న భోజన పథకం, పౌష్టికాహారం తదితర వాటిపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎంఈవో రవిశంకర్, ఈవోపీఆర్‌డీ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో వేంపల్లె వాసుల ప్రతిభ



వేంపల్లె, ఆగస్టు 30, ప్రభాతవార్త :

వేముల మండలంలోని వేల్పుల సచివాలయ సముదాయ వార్షికోత్సవాల్లో భాగంగా వేల్పులలో జరిగిన క్రీడల్లో వేంపల్లె మహిళలు, పురుషులు అన్నింట్లో మొదటి స్థానాన్ని సంపాదించుకున్నారు. మహిళా విభాగంలో గౌరి, హిమబిందులు క్యారమ్స్‌లో మొదటిస్థానం, హిమబిందు, రుచితలు టెన్నికాయిట్‌లో మొదటిస్థానం, కబడ్డీలో ద్వితీయస్థానం, 100మీటర్ల పరుగుపందెంలో చంద్ర, మౌనికలు ద్వితీయస్థానం, స్కిప్పింగ్‌లో రుచిత మొదటిస్థానం, హిమబిందు తృతీయస్థానం సాధించారు. పురుషుల విభాగంలో క్రికెట్, కబడ్డీలలో విన్నర్స్‌గాను, వాలీబాల్‌లో రన్నర్స్‌గాను వేంపల్లె వాసులు నిలిచారు. అలాగే 100 మీటర్ల పరుగు పందెంలో శివశంకర్ మొదటిస్థానం, గంగాధర్ ద్వితీయ స్థానం సాధించారు. వీరి ప్రతిభ పట్ల ఎంపీడీవో మల్లికార్జునరెడ్డి, పీడీ రాజశేఖర్‌రెడ్డిల కృషి ఉందని పలువురు కొనియాడారు.

# వేల్పులలో ఎంపీకి ఘన స్వాగతం



పులివెందుల అర్బన్, ఆగస్టు 30, ప్రభాతవార్త :

సచివాలయ వార్షికోత్సవాల్లో భాగంగా బుధవారం వేముల మండలం వేల్పులలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఉషారాణి, వైకాపా నాయకుడు రామలింగారెడ్డి, మాజీ సర్పంచి పార్వతమ్మల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. కళాకారులు కవాయి కర్రలతో విన్యాసాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఉషారాణి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొండూరు మండల వైకాపా ఇన్‌ఛార్జి వైఎస్ మదన్‌మోహన్‌రెడ్డి, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధకాండకు అంతే లేదా

యుటిఎఫ్ నాయకుడు మహేష్‌బాబు



ఒంటిమిట్ట ఆగస్టు 30 ప్రభాతవార్త:

నిర్బంధ కాండకు అంతే లేదా అని యుటిఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి పాళెం మహేష్‌బాబు తెలిపారు. బుధవారం ఆయన మట్లాడుతూ సెప్టెంబర్ 1 వతేదీన విజయవాడలో జరిగే వైనాట్ఓపిఎస్ కార్యక్రమం సిపిఎస్ రద్దు చేయాలని జిపిఎస్ ఉపసంహరించుకోవాలని పాత పెన్షన్ పునర్దురించాలని సిపిఎస్ సంఘాలు ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమానికి హాజరు కావొద్దు అంటూ పోలీసులు నోటీసులు ఇచ్చారన్నారు.కొత్తమాదవరంలోని పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశంలోవున్న తనకు విజయవాడకు వెళ్ళ వద్దని, ఒంటిమిట్ట పోలీసులు వెళితే చర్య తీసుకుంటామని నోటీసు ఇవ్వడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ప్రస్తుత ముఖ్యమంత్రి ఆదికారంలోనికి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తి యినసిపిఎస్ రద్దు చేయకపోవడం.జిపిఎస్ అనే మరో కోత్త పెన్షన్ విదానాన్నిఉద్యోగులకు గుదిబండగా తయారు చేయడానికి సిద్ధం కావడం, ఈ జిపిఎస్ వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు పదవీవిరమణ పోందిన తర్వాత చాలా తీవ్రంగా నష్టపోయే పరిస్దితులు ఉన్నాయని పాత పెన్షన్ వి దానం మాత్రమే అమలు చేయాలని జరిగే కార్యక్రమలకు యుటిఎఫ్‌సంపూర్ణ మద్దతు ఇస్తుందని పాత పెన్షన్ సాదించేంతవరకు ఎన్ని నిర్బందాలు ఆడ్డంకులు కల్పించినా వాటిని ఆదికమించి ప్రభుత్వంతో పోరాడూతూనే ఉంటామని తెలిపారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి ఆనుగుణంగా పాత పెన్షన్ విదానాన్ని పునరుద్దరించి మాట నిలబెట్టుకోవాలని లేని పక్షంలో ఈ ప్రభుత్వనికి భవిష్యత్తులో తగిన బుద్ది చెబుతామని ఆయన తెలిపారు.

# ఉపాధ్యాయులేమైనా ఉగ్రవాదులా!

యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్

బద్వేలు అర్బన్ ఆగస్టు 30 : ప్రభాతవార్త : ఉధ్యాయులేమైనా ఉగ్రవాదులా ! చీటికిమాటికి పోలీసుల నోటీసులేంటని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.సెప్టెంబర్ ఒకటో తేదీ విజయవాడలో జరిగే "వై నాట్ ఓపిఎస్" కార్యక్రమానికి హాజరు కావడానికి వీల్లేదంటూ పోలీసులు నోటీసులు జారీ చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పు పట్టారు.ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అప్పటి ప్రతిపక్ష నాయకుని హెూదాలో తాను అధికారంలోకి వస్తే, వచ్చిన వారంలోపే ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారని, ఆ మాట నిజమని నమ్మి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరించారని పేర్కొన్నారు. ఆ హామీని అమలు చేయమని అడిగితే ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోగా, హామీని అమలు చేయాలని అడిగిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పోలీసుల ద్వారా నోటీసులు ఇవ్వడం, అరెస్టులు చేయించడం దుర్మార్గమన్నారు. మాట తప్పనని, మడమ తిప్పనని ప్రకటించుకునే ముఖ్యమంత్రి సిపిఎస్ రద్దు విషయంలో మాట తప్పిన విషయం వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. సిపిఎస్ రద్దు పై కమిటీల పేరుతో కాలయాపన చేసి నాలుగేళ్ల తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా సిపిఎస్ రద్దు సాధ్యం కాదని, సిపిఎస్ స్థానంలో జిపిఎస్ విధానాన్ని అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం ఉద్యోగ, ఉపాధ్యాయులను వంచించడమేనన్నారు. పాత పెన్షన్ విధానానికి జిపిఎస్ విధానం ప్రత్యామ్నాయం కానే కాదన్నారు. జిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులకు ఒరిగేదేమీ లేదని, ఈ విధానం ఉద్యోగులకు మరింత గుదిబండగా మారుతుందన్నారు. జిపిఎస్ విధానం సిపిఎస్ కు ప్రతి రూపమే తప్ప వేరొకటి కాదన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడకుండా, ఉద్యోగ ఉపాధ్యాయుల ఆకాంక్షలను పట్టించుకోకుండా జిపిఎస్ అమలుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మొండిగా ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో విధానపరమైన నిర్ణయాన్ని అమలు చేసేటప్పుడు కనీసం దాని డ్రాఫ్ట్ ను కూడా విడుదల చేయకపోవడం తగదన్నారు. పలుచోట్ల పోలీసులు పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయులకు నోటీసులు జారీ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత నోటీసులు ఇప్పించడం, అరెస్టులు చేయించడం మానుకొని ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలకు అనుగుణంగా ఇచ్చిన మాటకు కట్టుబడి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, తద్వారా ముఖ్యమంత్రి తన విశ్వసనీయతను నిరూపించుకోవాలన్నారు. అ ఉద్యోగ, ఉపాధ్యాయులను విస్మరిస్తే రాబోయే ఎన్నికలలో ఈ ప్రభుత్వం తగు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## సెప్టెంబరు 1న మండల సర్వసభ్య సమావేశం

### ఎంపిడిఒ శివరామిరెడ్డి

చిట్వేలి, ఆగస్టు 30 ప్రభాతవార్త



సెప్టెంబరు నెల ఒకటో తేదీన చిట్వేలి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు మండల అభివృద్ధి అధికారి శివరామిరెడ్డి బుధవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు టంగుటూరి చంద్ర ఆధ్వర్యంలో సెప్టెంబరు ఒకటో తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపిడిఒ సభాభవనంలో ఈ సమావేశం ఉంటుందని అన్నారు. ఈ సమావేశానికి మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు. తమ శాఖ పరిధిలోని సమగ్ర సమాచారంతో అన్నిశాఖల అధికారులు తప్పక హాజరు కావాలని ఎంపిడిఒ శివరామిరెడ్డి కోరారు.

## రాష్ట్రంలో అవినీతి పాలన



కడప కార్పొరేషన్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతోందని జనసేన పార్టీ కడప ఇన్‌ఛార్జి సుంకర శ్రీనివాస్ విమర్శించారు. అరాచక పాలనను అంతమొందించే రోజులు దగ్గర పడుతున్నాయని, రానున్న ఎన్నికల్లో ప్రజలు జగన్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్తారన్నారు. బుధవారం కడప జనసేన కార్యాలయంలో జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కల్యాణ్ జన కార్యకర్తల కోసం ఇన్సూరెన్స్ తీసుకొచ్చారని చెప్పారు. ప్రమాదం బారిన పడి మరణించిన కార్యకర్తలకు రూ.5లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. అలాగే గాయాలపాలైన వారికి రూ.50వేలు వర్తిస్తుందన్నారు. కార్యకర్తల కోసం ఇటువంటి మంచి కార్యక్రమం ఇతర పార్టీలు చేపట్టలేదని కేవలం జనసేన పార్టీ మాత్రమే చేపట్టిందని సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ కార్యకర్తలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. కడప నగరంలోని 50 డివిజన్‌లో పర్యటన చేస్తామని చెప్పారు. ప్రతి గడపకు వెళ్తామన్నారు. అనంతరం కార్యకర్తలకు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కడప కోర్ కమిటీ సభ్యులు పంద్ర రంజిత్‌కుమార్, సురేష్‌బాబు, మాలే శివ, పత్తి విశు, బోరెడ్డి నాగేంద్ర, గజ్జల సాయి, చార్లెస్, శేషు, రాయల్, గోపి, ఆకుల స్వరూప్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ కోసం స్నేహపూర్వక న్యాయ సేవల పథకం సభ్యులతో సమావేశం

కడప లీగల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

బాలల సంరక్షణ కోసం స్నేహపూర్వక న్యాయ సేవల పథకం-2015పై టీం సభ్యులతో బుధవారం కడప న్యాయ సేవాధికార సంస్థ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ, ఫుల్ అడిషనల్ ఛార్జి సెక్రటరీ ఎం.ప్రదీప్‌కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలకు సంబంధించిన పథకాలకు మరియు జీవోలపై అవగాహన కలిగించేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పథకాలు వారికి సద్వినియోగం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులైన న్యాయవాదులు, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు, ఉపాధ్యాయులు, మరియు పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## తెదేపాతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ



కడప వైద్యవిభాగం, ఆగస్టు 30, ప్రభాతవార్త:

వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపిస్తేనే భవిష్యత్తుకు గ్యారెంటీ అని కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు తెలిపారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టో ప్రధాన అంశాలైన ఇంటిలో ఎంత మంది పిల్లలు ఉన్నా నెలకు ఒక్కొక్కరికి రూ.1500 తల్లికి వందనం పేరుతో సంవత్సరానికి రూ.18వేలు, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేలు, సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి కార్యకర్తకు న్యాయం కల్పించే బాధ్యత పార్టీ తీసుకుంటుందన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజల చీదరించుకుంటున్నారని ఇందుకు నిదర్శనం నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రజల్లో నమ్మకాన్ని పెంచిందన్నారు. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం చంద్రబాబునాయుడు సంతకంతో కూడిన బాండ్లను రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో తెదేపా జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి సానపురెడ్డి రవిశంకర్‌రెడ్డి, నభీకోట శ్రీనివాసులు, వరప్రసాద్, బలిజ సంఘం నాయకులు నాగరాజు, వెంకట సుబ్బారెడ్డి, డివిజన్ ఇన్‌ఛార్జిలు భరత్‌కుమార్, కొండా సుబ్బయ్య, జనార్ధన్‌రెడ్డి, ఆరీఫ్, స్వర్ణలత, నిర్మల, దస్తగిరి, చెన్నయ్య, నక్కల శివరాం, బండి జయశేఖర్, కొమ్మలపాటి సుబ్బరాయుడు, కిరణ్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా పై అవగాహన కార్యక్రమం



పీలేరు, ఆగస్టు 30 ప్రభాతవార్తః

పట్టణంలో మూమెంటు ఇండియా వారు మానవ అక్రమ రవాణా అను కార్యక్రమాన్ని 16 దేశాల్లో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గ్రామ జ్యోతి సొసైటీ వారి సూచనలు మేరకు మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో డాక్టర్ వీపీఎస్ లక్ష్మీ మాట్లాడుతూ సమాజంలో మహిళలు అక్రమ రవాణాకు గురికావడం గురించి విద్యార్థులు విద్యలో బాగా రాణించాలని విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. పెళ్లి, ప్రేమ పేరుతో ఉద్యోగం పేరుతో బాండెడ్ లేబర్స్ పేరుతో బెగ్గింగ్ పేరుతో వ్యభిచార పేరుతో అమ్మాయిలను, అబ్బాయిలను మానవక్రయ రవాణా ఇస్తున్నారు. సినిమాలలో, సీరియల్‌లో అవకాశం కల్పిస్తామని మత్తు పదార్థాలు ఇచ్చి వారిని ట్రాఫికింగ్ చేయించడం జరుగుతందని అన్నారు, భువన విద్యాసంస్థల అధినేత్రి ఉమా రమాదేవి మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలని వారి ఆరోగ్య పరిస్థితుల గురించి మానవ అక్రమ రవాణా గురించి వివరించారు. ఈకార్యక్రమంలో పీఈటీ స్టాఫ్ వరప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి అవగాహన సదస్సు



పెండ్లిమర్రి, ఆగస్టు 30, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలంలోని పగడాలపల్లి గంగమ్మ గుడి ఆవరణలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి రాష్ట్ర కన్సల్టెంట్ ఐబీ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండ్లిమర్రి మండలాన్ని ఆదర్శ మండలంగా చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రతి రైతు ప్రకీతి వ్యవసాయం చేసి ఖర్చులు తగ్గించుకొని ఆదాయం పెంచుకోవాలని సూచించారు. ప్రతి రైతు ఏటీఎం మోడల్‌ను మరియు పలు పంటలు వేసుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట మేనేజర్ రామకీష్ణను రాజు మాట్లాడుతూ ప్రతి సిబ్బందికి వారానికి 25 మంది రైతులను కలవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం వసంతకుమారి, ఎన్ఎఫ్ఎఫ్ సందీప్‌కుమార్, మాస్టర్ ట్రైనర్ గంగిరెడ్డి మండలం సిబ్బంది హాజరయ్యారు.

## చింతకుంటలో సాగు చేసిన వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు పంటల పరిశీలన

జమ్మలమడుగు, ఆగస్టు 30, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని చింతకుంట గ్రామంలో ఖరీఫ్‌లో సాగు చేసిన వేరుశనగ, పొద్దుతిరుగుడు పంటలను మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాధారం కింద సాగు చేసిన పంటలు నీటి ఎద్దడికి గురికాకుండా పంటలు ఎండిపోకుండా బెట్టకు గురి కాకుండా ఉండేందుకు తగిన చర్యలు తతీసుకోవాలని రైతులకు తెలిపారు. రైతులు వేరుశనగ పంట ఎండిపోకుండా ఉండేందుకు యూరియాను ఒక లీటరు నీటిలో 20 గ్రాములు లేదా 19:19:19: గల నీటిలో కరిగే ఎరువును 20 గ్రాములు లేదా పొటాషియం నైట్రేట్ 20 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. 15 రోజుల వరకు బెట్టకు గురికాకుండా పంటను కాపాడుకోవచ్చని తెలిపారు. అలాగే వేరుశనగ పంటలో ఇనుప దాతువు లోపం కనిపిస్తుందని దీని నివారణకు అన్నబేది 5 గ్రాములు మరియు నిమ్మ ఉప్పు 2 గ్రాములు కలిపి పిచికారి చేసుకుంటే ఈ లోపం నుంచి పంటను కాపాడుకోవచ్చని తెలిపారు. ఇంకా పలు విషయాలను రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది గంగయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలి

### తహశీల్దారు ధనుంజయులు



పీలేరు, ఆగస్టు 30 ప్రభాతవార్తః

పౌరహక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తహశీల్దారు ధనుంజయులు పేర్కొన్నారు. మండలంలోని దొడ్డిపల్లె గ్రామం అన్నంగివారిపల్లెలో బుధవారం పౌరహక్కుల దినోత్సవంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు మాట్లాడుతూ పౌరహక్కుల గురించి విశదీకరించారు. స్థానికులు తహశీల్దారు ధనుంజయ దష్టికి తాగునీటసమస్య, స్మశాన వాటిక సమస్య ఉందని వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని తహశీల్దారును కోరారు. స్పందించిన తహశీల్దారు వెంటనే రెవెన్యూ అధికారులు, ఆర్‌డబ్ల్యూయస్ అధికారులతో మాట్లాడి వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ-2 పద్మావతి, ఈవోపీఆర్డీ,ఎస్సై-2 రమణయ్య, మండల స్థాయి అధికారులు సురేష్‌రెడ్డి, ఐసీడీఎస్ అధికారి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

## వంటగ్యాస్ ధరల తగ్గింపు తాత్కాలిక ఎన్నికల స్టంటు

### - తులసిరెడ్డి



వేంపల్లె, ఆగస్టు 30, ప్రభాతవార్త :

వంటగ్యాస్ సిలిండరుపై రూ.200 ధర తగ్గిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎన్నికల స్టంటు అని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఎదేవా చేశారు. వేంపల్లెలో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో రాజస్థాన్, ఛత్తీస్‌గడ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మిజోరం అసెంబ్లీలకు సార్వత్రిక ఎన్నికలు జరగబోతున్నాయని, మహిళా ఓటర్లను తాత్కాలికంగా మభ్యపెట్టేందుకు మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు. ఎన్నికలు అయిపోతూనే మోదీ ప్రభుత్వం వంటగ్యాస్ ధర ఖచ్చితంగా పెంచుతుందని తులసిరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో వంటగ్యాస్ ధర విపరీతంగా ఉన్నప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రూ.410కే వంటగ్యాస్ సిలిండరు సరఫరా చేసిందని తులసిరెడ్డి గుర్తు చేశారు. మీడియా సమావేశంలో డాక్టర్ సుబ్రహ్మణ్యం, రామక్రిష్ణ, ధ్రువకుమార్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఉత్తన్న, బద్రి, రాఘవయ్య, రవి, శివారెడ్డి, బాలం సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

పెండ్లిమర్రి, ఆగస్టు 30, ప్రభాతవార్త:

మండలంలోని ఎగువపల్లె క్రాస్ వద్ద స్కూటరు ఢీకొనడంతో మహిళ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు కడప నుంచి ఎగువపల్లెకు వెళ్తున్న మహిళ ద్విచక్ర వాహనాన్ని ఎగువపల్లె నుంచి వేంపల్లె వెళ్లే మరో వాహనం ఢీకొన్నాయి. ఈ ఘటనలో మహిళ విజయలక్ష్మి(30) తీవ్ర గాయాలు కావడంతో కడప రిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అలాగే మరో వాహనంలో ప్రయాణిస్తున్న ప్రసన్నకుమార్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించాలి

దువ్వూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త:

మండలంలోని బీఎల్‌ఓలు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే జరిపి తప్పులు లేని ఓటర్ల జాబితాను తయారు చేయాలని మైదుకూరు నియోజకవర్గం ఎన్నికల అధికారి, డిప్యూటీ కలెక్టర్ నరసింహులు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌ఓల సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా పక్డందీగా నిర్వహించాలన్నారు. చనిపోయిన వారి పేర్లు తొలగించే సమయంలో మరణధృవీకరణ పత్రం తీసుకోవాలన్నారు. అలాగే 18 సంవత్సరాల వయసు గల వారి ధృవీకరణ పత్రం తీసుకొని చేర్చాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వారి లిస్టును పరిశీలించి నమోదు చేయాలన్నారు. డబుల్ ఎంట్రీ, వలస వెళ్లిన వారి ఓట్లు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఇంటికి బీఎల్‌ఓలు వెళ్లి ఓటర్ల జాబితాను సక్రమంగా తయారు చేయాలని ఎటువంటి తప్పులు లేని జాబితా ఉండాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ రమాకుమారి, మండలంఒలని బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

## రోడ్డుపై వాహనాలు పెడితే చర్యలు తప్పవు

### సిఐ యుగంధర్

బద్వేల్ అర్బన్, ఆగస్టు 30, ప్రభాతవార్త:



పోలీసు చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు, బుధ సాయంత్రం పోలీస్ సిబ్బందితో కలిసి బద్వేల్ అర్బన్ సిఐ యుగంధర్ పలు ప్రధాన వాహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు, కూరగాయల మార్కెట్ వద్ద రోడ్ల పైన కూరగాయలు, పూలు, తోపుడు బండ్లు పెట్టి వ్యాపారాలు చేసుకునేవారికి సూచనలు ఇచ్చారు, ద్విచక్ర వాహనదారులు, ఆటో వారు ఎక్కడపడితే అక్కడ రోడ్ల పైన వాహనాలు ఆపి ట్రాఫిక్ అంతరాయంకి గురైతే చట్టపరమైన చర్యలు తప్పమన్నారు, తోపుడు బండ్లు వ్యాపారస్తులు రోడ్ల పైన బండ్లు పెట్టుకోకుండా రోడ్డు ప్రక్కన పెట్టుకొని వ్యాపారాలు చేసుకోవాలన్నారు, అనంతరం పలువురు వ్యాపారస్తులకు దుకాణాల వద్ద ద్విచక్ర వాహనాలు ఆపకుండా చూసుకోవాలని తెలియజేశారు, వాహనదారులు వాహనాలు తోలేటప్పుడు మొబైల్ మాట్లాడుతూ తోలకూడదని సీట్ బెల్టు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అతివేగం ప్రమాదకరమన్నారు ప్రతి ఒక్కరు వాహనాలు తోలేటప్పుడు కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని వాహనాలను నిదానంగా నడపాలన్నారు, రోడ్డు ప్రమాదాలపై కూడా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నిదానమే ప్రధానంగా ప్రయాణాలలో ప్రతి ఒక్కరు కూడా వేగాన్ని తగ్గించాలని సూచించారు, వీరి వెంట హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ తో పోలీస్ సిబ్బంది, అనీల్, ఓబులేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రైతులు సమీకృత వ్యవసాయం పాటిస్తే అధిక దిగుబడులు

వీరపునాయునిపల్లె, ఆగస్టు 30, ప్రభాతవార్త :



ప్రస్తుత వ్యవసాయ పరిస్థితుల దృష్ట్యా రైతులు సమీకృత వ్యవసాయం పాటిస్తూ అధిక దిగుబడి పొందవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎ.వీరయ్య అన్నారు. వీరపునాయునిపల్లె మండల కేంద్రంలని స్త్రీ శక్తి భవనంలో నీటి యాజమాన్య సంస్థ ఆర్థిక సహాయంతో కృషి విజ్ఞాన కేం ద్రం వారు నిర్వహి స్తున్న శిక్షణ కార్యక్రమం బుధవారం రెండోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమీకృత వ్యవసాయంలో పాటించవలసిన వివిధ పద్ధతులను, అలాగే వర్షాధారంగా రెండు పంటలు కూడా పండిస్తూ ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. అలాగే ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ టి.మురళీకృష్ణ మాట్లాడుతూ చీనీనిమ్మ, ఇతర ఉద్యాన పంటలలో చీడపీడల యాజమాన్యం గురించి, ప్రకృతి వ్యవసాయం ద్వారా చీడపీడల యాజమాన్యం, కషాయాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ కె.సాయిమహేశ్వరి, అధికారులు కల్యాణి, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ వేదికగా చంద్రబాబు డ్రామాలు

### - వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్

కడప కార్పొరేషన్, ఆగస్టు 30, ప్రభాతవార్త:



ఢిల్లీ వేదికగా ప్రతిపక్ష నేత చంద్రబాబు డ్రామాలకు తెరతీశారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ అన్నారు. బుధవారం స్థానిక వైకాపా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒంటరిగా పోటీ చేసి గెలిచే సత్తా బాబుకు లేదన్నారు. పొత్తు పెట్టుకుంటే తప్ప అధికారంలోకి రాలేరన్నారు. ఎన్నికల ముందు పొత్తులు పెట్టుకోవడం, అధికారంలోకి వచ్చిన తరువాత వారిని కరివేపాకులా తీసిపారేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకుని తప్పు చేశానని చెప్పిన చంద్రబాబు 2014 ఎన్నికల్లో మళ్లీ బీజేపీతో అంటకాగారన్నారు. 2019లో బీజేపీని ఓడించడానికి కాంగ్రెస్‌తో జత కలిశారన్నారు. ఇప్పుడు ఏపీలో ఎన్నికలు దగ్గర పడుతుండడంతో మళ్లీ బీజేపీకి దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్న చంద్రబాబుకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించా రు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ విజయం సొంతం చేసుకుంటుందని జోష్యం చెప్పారు.

## శ్రీచైతన్య హైస్కూల్‌లో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

పులివెందుల అర్బన్, ఆగస్టు 30, ప్రభాతవార్త :



పులివెందులలోని శ్రీచైతన్య హైస్కూల్‌లో రక్షా బంధన్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు సంప్రదాయ దుస్తులను ధరించి నీకు నేను రక్ష.. నాకు నువ్వు రక్ష అంటూ నినాదాన్ని చాటుతూ విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు రాఖీని కట్టుకుని తమ అనుబంధాన్ని చాటుకున్నారు. కడప జిల్లా ఆర్ఎస్ఎస్ ఫిజికల్ డైరెక్టరు శ్రీకాంత్ మాట్లాడుతూ ఏటా శ్రావణ పౌర్ణమి రోజు భారతదేశం అంతటా రాఖీ పండుగను జరుపుకుంటారని తెలిపారు. కడప జోన్ ఏజీఎం రమణయ్య మాట్లాడుతూ సోదర సోదరీమణుల మధ్య ప్రేమానుబంధాన్ని బలోపేతం చేసేందుకు ఈ పండుగ జరుపుకుంటారని వివరించారు. రాష్ట్రీయ శివాజీసేన జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ పండుగను జరుపుకోవడం ద్వారా విద్యార్థుల మధ్య సోదర, సోదరుల భావాన్ని శాంతియుతంగా సహజీవనాన్ని ప్రచారం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వందన, అకాడమిక్ డీఎన్ శివకుమార్, ప్రైమరీ ఇన్‌ఛార్జి హేమలత, ప్రీప్రైమరీ ఇన్‌ఛార్జి అంజన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెలు అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

రాయచోటి, ఆగస్టు 30, ప్రభాతవార్త:



అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని కమాండిట్ రాజేష్ కుమార్ తెలిపారు.అన్నమయ్య జిల్లా కలికిరి లోని సి అర్ పి ఎఫ్ శిక్షణా కేంద్రంలో కమాండెంట్ రాజేష్ కుమార్, సంజీవ్ ఔరా,చేంగల్ రాయలు అధ్వర్యంలో రక్షా బంధన్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఆ ప్రాంగణంలో నున్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు సైనికులకు రక్షాబంధన్ కట్టి మిఠాయిలు తినిపించి రక్షా బంధన్ శుభాకంక్షలు తెలియజేశారు.రక్షా బంధన్ కట్టిన మహిళలకు వారు ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఒకరి పట్ల మరొకరి ప్రేమానురాగాలను బాధ్యతను గుర్తుచేస్తుంది ఈ రక్షాబంధన్ తెలిపారు. సామాన్యులతోపాటు ప్రజాప్రతినిధులు కూడా తమతోబట్టువులతో రాఖీ కట్టించుకుటూ సంబరపడి పోతారు అని ఆయన అన్నారు. తమ్ముడు ఎక్కడున్నా అక్కడికి వెళ్లి మరీ రాఖీ కడతారు కుదరకుంటే పోస్టులో పంపిస్తారు. పంపిన విషయాన్ని ఒకటికి పది సార్లు చెబుతారు కట్టుకోవాలని మెసేజ్ చేస్తారు ఫోన్ చేస్తారు అని ఆయన చెప్పారు.తెలిసిన వారు వెళ్తుంటే వారితో కూడా పంపిస్తారు. రాఖీ తీసుకొని ఇంటికి వచ్చిన అక్క చెల్లి వెంట ఓ హారతి పళ్లెంతో వస్తారు. ఈ రక్షాబంధన్ పండగ చాలా ప్రత్యేకమైనది సోదరుడికి రాఖీ కట్టడానికి ఆమె చాలా ప్రేమతో పళ్లెం అలంకరిస్తుంది అన్నారు తమ సిబ్బంది ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ ఉంటూ ఈరోజు ఈ పండుగను ఘనంగా జరుపుకోవడం అక్కాచెల్లెళ్లు యొక్క తీపి గుర్తులు చేసుకోవడం ఒకవైపు ఆనందం ఒకవైపు బాధను కలిగించిన ఉద్యోగరీత్యా దేశ రక్షణకు తాము తమ సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తుందన్నారు అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఓటర్ జాబితా సక్రమంగా నిర్వహించాలి

### అన్నమయ్య జిల్లా డిఆర్ఓ సత్యనారాయణ

రామాపురం, ఆగస్టు 30, ప్రభాతవార్త:



ఓటర్ జాబితాను బిఎల్వోలు సక్రమంగా నిర్వహించాలని అన్నమయ్య జిల్లా డిఆర్ఓ సత్యనారాయణ అన్నారు. మండలంలోని నీలకంఠరావుపేటలో బుధవారం బి ఎల్ వోలు ఓటర్ జాబితాను సర్వే చేస్తున్న లిస్టును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితాలో ఎటువంటి చిన్న పొరపాటు కూడా ఉండకూడదని జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి ఆయన సూచించారు .ఎటువంటి తప్పులేని స్వేచ్ఛమైన ఓటర్ జాబితా రూపొందించడం వల్ల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించగలమన్నారు. బి ఎల్ వోలు ఒక ఇంటికి రెండు మూడు సార్లు వెళ్లి పరిశీలించాలన్నారు. తప్పుడు లేని ఓటర్ జాబితా తయారు చేయాలన్నారు అనంతరం ఆర్డీవో రంగసామి మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన యువతి యువకులను గుర్తించి వారిని ఓటర్ జాబితాలో చేర్పించాలని ఆయన అన్నారు. గ్రామాలలో ఓటరు జాబితాలో మరణించిన వారు ఉంటే వారి పేర్లు తొలగించాలన్నారు.వేరే ప్రాంతాలకు వెళ్లిన వారిని లిస్టులో తొలగించాలని ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఓటర్లకు తెలిపారు. ఓటర్లను విచారించిన తర్వాతే ఓటర్లను తొలగించాలన్నారు. కల్వనాని చెరువు గోపిగుడిపల్లి గువ్వలచెరువులకు డ్రిప్పు ఇరిగేషన్ కింద త్వరలో పనులు చేపడతామని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అరవింద్ కిషోర్ వీఆర్వో నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## పునః ప్రక్రియను పక్కాగా చేపట్టాలి

రాయచోటి, ఆగస్టు 30, ప్రభాతవార్త:



తొలగించిన ఓటర్ల జాబితా పునః పరిశీలన ప్రక్రియను పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులకు సూచించారు. జనవరి 6 2023 నుంచి ఆగస్టు 22 2023 వరకు తొలగించిన ఓటర్ల జాబితా పునః పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ గిరీష బుధవారం మధ్యాహ్నం వీరబల్లి మండలం పెద్దివీడు గ్రామపంచాయతీ లో వివిధ ఇళ్లను, సుండుపల్లి మండలంలోని వివిధ ఇళ్లను స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెద్దివీడు గ్రామపంచాయతీ లో మరణించిన కారణంతో తొలగించిన వివిధ ఓటర్లను స్థానిక గ్రామస్తులతో.... వారు నిజంగా చనిపోయారా లేదా అని అడిగి నిర్ధారించుకున్నారు. ఓటును తొలగించే ధ్రువీకరణ పత్రం మీద వివిధ పార్టీల బిఎల్ఎ ల సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఓటు హక్కు ఉందా లేదా అని స్థానిక గ్రామస్తులను అడగగా వారికి అందరికీ ఓటు హక్కు ఉందని కలెక్టర్ గారికి సమాధానం ఇచ్చారు. తదనంతరం వీరబల్లి మండలంలోని పెద్ద హరిజనవాడకు వెళ్లి తొలగించిన ఓట్లను స్వయంగా తనిఖీ చేశారు. శశికళ అనే 22 ఏళ్ల అమ్మాయి చనిపోయిందా లేదా అని గ్రామస్తులను అడగగా వారు ఆ అమ్మాయి చనిపోయిందని కలెక్టర్ గారికి సమాధానం ఇచ్చారు. అలాగే 32 ఏళ్ల సంజీవ్ అనే వ్యక్తి చనిపోయాడా లేదా అని గ్రామస్తులతో అడిగి నిర్ధారించుకున్నారు. అనంతరం పెద్ద హరిజనవాడలోని గ్రామస్తులను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇళ్ల పట్టాలు అందరికీ ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకుని లేని వారికి ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఇంటింటికి నీటి సదుపాయం కల్పించే వాటర్ ట్యాంకులకు సంబంధించి సమస్యలను గ్రామస్తులు తెలపగా సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. అనంతరం రెడ్డివారి పల్లికి వెళ్లి తొలగించిన ఓట్లను స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రామిరెడ్డి అనే వ్యక్తి చనిపోయాడా లేదా అని అక్కడి గ్రామస్తులతో అడిగి నిర్ధారణ చేసుకున్నారు. అనంతరం సుండుపల్లి మండలంలోని బుర్రల దీన్నెపల్లి లో తొలగించిన ఓట్లను స్వయంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో వీరబల్లి మండలం తాసిల్దార్ మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో మల్లీశ్వరి, సుండుపల్లి ఎంపీడీవో రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు

